RNI No.TELTEL/2023/12249

# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం..... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు... సంపుటి : 02 సంచిక : 340 వెల: 4/-



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

Dr. RAHUL KUMAR 9989834020

K. Naveen Kumar 94406 53413




## హైదరాబాద్ దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

- ఐటి, ఇన్నోవేషన్, ఫార్మా, ఏరోస్పేస్ టెక్నాలీజలకు కేంద్రం
- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీనిపెంచేందుకు కలసికట్టుగా కృషి
- రాష్ట్రాల సహకారంతోనే వికసిత భారత్ కల సాకారం
- ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరణ
- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,డిసెంబర్8 హైదరాబాద్ పల్స్

హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఐటీ హబ్‌గా, ఇన్నొవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల సహకారంతోనే ఈ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనేక శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో


➤ మిగతా 2వ పేజిలో..


## మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం

- వేదకాలం నుంచి మాతను కొలవడం ఆదర్శం
- అదే స్ఫూర్తితో వందేమాతర గీతం రచన
- దేశ స్వాతంత్ర్యానికి వందేమాతరం ప్రేరణ
- ఈ గీతమే జనప్రవాహాన్ని కదలించింది
- బ్రిటిష్ వారితో పోరాటంలో ముందు నిలిచింది
- కానీ..నెహ్రూ ఈ గీతాన్ని అవమానించాడు
- జిన్నా ఉద్యమానికి తలొగ్గిన నెహ్రూ
- వందేమాత్రం 150 ఏళ్ల ప్రస్తానంపై లోక్‌సభలో మోడీ ప్రసంగం



న్యూఢిల్లీ,డిసెంబర్8హైదరాబాద్ పల్స్

దేశ స్వాతంత్ర్యానికి వదేమాతర గీతం ప్రేరణ అని ప్రధాని మోడీ అన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ గీతానికి ఉత్తేజితులై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని అన్నారు. ఇది దేశానికి ప్రేరణ ఇచ్చిన గీతమని, స్వాంతంత్ర్య సముపార్జనకు నాందిగా మారిందని అన్నారు. లోక్‌సభలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంపై జరిగిన చర్చలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ చర్చ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. బకించంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందేమాతర


➤ మిగతా 2వ పేజిలో..




## అట్టహాసంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- సమ్మిట్‌ను ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్ష

హైదరాబాద్,డిసెంబర్8 హైదరాబాద్ పల్స్

నెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా ప్రారంభమైంది. సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. సోమవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ వర్మ మాట్లాడుతూ.. తెలంగాణ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక


➤ మిగతా 2వ పేజిలో..


## తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

- రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- కొత్త రాష్ట్రం అయినా అభివృద్ధిలో దూకుడు
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ మా లక్ష్యం
- దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది ఆశయం
- గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలు
- క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్ అమలు
- అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములు
- పెట్టుబడులకు తెలంగాణ అన్ని విధాలుగా అనుకూలం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,డిసెంబర్8హైదరాబాద్ పల్స్

తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ అంటూ రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేదే తమ ఆశయమన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న ' తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రా ర ం భ ో త ్స వ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది తమ ఆశయమన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం మాకుంది. అందరి సహకారంతో మా లక్ష్యాన్ని అందుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో తెలంగాణ భవిష్యత్ విజన్‌ను స్పష్టంగా వివరించారు. దేశ భవిష్యత్ కోసం రాజ్యాంగ సభ ఏర్పాటు చేసి భారత రాజ్యాంగ నిర్మాతల దృష్టిని గౌరవించడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలని ఆయన అన్నారు. విడిపోయిన తర్వాత ప్రజా పోరాటంతో సాధించిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ 2014లో సోనియా గాంధీ, డాక్టర్ మన్మోహన్ సింగ్


➤ మిగతా 2వ పేజిలో..


## రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

- అబద్దాలే ఆయన శ్వాసగా పాలన
- రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన
- రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత ఏదీ
- రెండేళ్ల పాలనపై బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్,డిసెంబర్8హైదరాబాద్ పల్స్

రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు,


➤ 2వ పేజిలో..


## ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు



**క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే**

హైదరాబాద్,డిసెంబర్8 హైదరాబాద్ పల్స్

ఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలికి సూచించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా


➤ మిగతా 2వ పేజిలో..


## అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న బైకర్

**ఒకరు మృతి..మరొకరికి గాయాలు**


మంచిర్యాల,డిసెంబర్8(హైదరాబాద్ పల్స్

మంచిర్యాల జిలా కేంద్రంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన కొండపర్తి సందీప్ (26) అనే వ్యక్తికి తన భార్యతో కలిసి శ్రీరాంపూర్‌లో నివాసం ఉంటున్నారు. ఆదివారం రాత్రి సందీప్ తన తోడల్లుడైన ఓదెలకు చెందిన సుమన్‌తో కలిసి శ్రీరాంపూర్ నుండి మంచిర్యాలకు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. కాలేజ్ రోడ్డు సమీపంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగగానే బైక్ అదుపుతప్పి డివైడర్ కు ఢీ కొట్టడంతో కింద పడ్డారని


➤ 2వ పేజిలో..


## గ్లోబల్ సమ్మిట్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు

**ఆవిష్కరణలకు వేదిక కావాలని ఆకాంక్ష**



అమరావతి, డిసెంబర్8 హైదరాబాద్ పల్స్

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఎపి సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సమ్మిట్ దృష్ట్యా ట్విట్టర్ వేదికగా సీఎం చంద్రబాబు పోస్టు పెట్టారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సదస్సు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, పురోగతికి, ఆవిష్కరణ లకు వేదిక కావాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం నుంచి రెండు రోజులపాటు అత్యంత వైభవంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే, గత మూడు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అమరావతి నివాసంలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసిన విషయం తెలిసిందే. సందర్భంగా గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. తాను తప్పకుండా వస్తానని సీఎం చంద్రబాబు చెప్పారని


➤ 2వ పేజిలో..

# అట్టహాసంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

➤ మొదటి పేజి తరువాయి

వ్యవస్థగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం దోహదపడు తోందని గవర్నర్ పేర్కొన్నారు. సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, దేశ విదేశాల నుంచి వచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. పెట్టుబ డులు, ఉపాధి, ఇన్నోవేషన్ ప్రధాన లక్ష్యంగా 27 అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సదస్సును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ...నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముందుకెళ్తోందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు. వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్ కొనసాగుతోందన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో స్థిరమైన, పారదర్శకమైన ప్రభుత్వం ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వివరించారు.



తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని నోబెల్ అవార్డు గ్రహీత కైలాశ్ సత్యార్థి తెలిపారు. తెలంగాణ ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో 20 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని గుర్తు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. సంస్కృతి,కళలు,టెక్నాలజీ,పరిశ్రమల హబ్‌గా తెలంగాణ ఉందన్నారు. ఐకమత్యంతోపాటు శాంతియుత పరిస్థితులతోనే అభివృద్ధి సాధ్యమని కైలాశ్ సత్యార్థి వివరించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం ప్రారంభమైంది. ఈ సమ్మిట్ మంగళవారంతో ముగియనుంది. ఈ సమ్మిట్‌కు సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు కేంద్ర మంత్రులు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తోపాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, అతిథులు ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. దేశ, విదేశీ ప్రముఖులు ఈ సమ్మిట్‌కు హాజరయిన నేపథ్యంలో భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు.

# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

➤ మొదటి పేజి తరువాయి

నాయకత్వంలో భారత పటంలో చోటు చేసుకుందని గుర్తు చేశారు. గత దశాబ్దంలో రాష్ట్రం అత్యధిక అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటుతో 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్'ను సిద్ధం చేసినట్లు సీఎం వెల్లడించారు. ఈ డాక్యుమెంట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపొందించబడిం దని, నీతి ఆయోగ్, నిపుణుల సూచనలు ప్రధాన పాత్ర పోషించాయని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడం ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నా.. దేశ జిడిపిలో 5 శాతం వాటా సాధించిన తెలంగాణ 2047 నాటికి దాన్ని 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముం దుకు సాగుతోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం మొదటి సారి క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్‌ను అమలు చేస్తున్నామన్నారు. చైనా గ్వాంగ్‌డాంగ్ మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని.. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాల పోటీ స్థాయికి తెలంగాణను తీసుకెళ్లే ప్రణాళిక ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములని.. వారికి ఈ సందర్భంగా ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం అన్నారు. కష్టం అయితే వెంటనే చేయండి.. అసాధ్యమైతే డెడ్‌లైన్ పెంచుతాం అని సందేశం ఇచ్చారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నామన్నారు. తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. రానున్న పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి.. 2047లో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని.. నాటికి మనం ఏం సాధించామో చెప్పాలని నిపుణులను కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్-2047 దార్శనికతకు బీజం పడిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం? ప్రజల మద్దతు కోరుతామన్నారు. భవిష్యత్తు కోసం మన కలలు నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నామన్నారు. అందుకు అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నామన్నారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు రావడం మన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులతోపాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులకు సీఎం రేవంత్ ధన్యవాదాలు చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. మంచి సానుకూల వాతావరణం కూడా ఉందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న రాష్ట్రాన్ని.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని తాము సంకల్పించామని చెప్పారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9శాతం జనాభా కలిగి ఉందని గుర్తు చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5శాతం వాటాను అందిస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి భారత దేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా తెలంగాణను మూడు భాగాలుగా విభజించి.. ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్ధేశిరచు కున్నామని వివరించారు. ఇలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే మొట్టమొదటిదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకోసం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ మోడల్స్ నిర్దేశించామని చెప్పారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్-డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. చైనాలోనే ఈ ప్రావిన్స్ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని తెలిపారు. 20 ఏళ్లలో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులతోపాటు వృద్ధి రేటు సాధించారని వివరించారు. తెలంగాణలో సైతం తాము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నామని చెప్పారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి తామేంతో ప్రేరణ పొందామన్నారు. ప్రస్తుతం ఆయా దేశాలతో తాము పోటీ పడాలనుకుంటున్నామని తెలిపారు. ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు.. కానీ ఆ విజన్‌ను సాధించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తమ టీమ్‌కు తాను చెప్పేదొక్కటేనన్నారు. కష్టంగా ఉంటే..వెంటనే చేపడుదాం. అసాధ్యం అని అనుకుంటే.. వారికి కొంత గడువు ఇస్తానని పేర్కొన్నారు. ఇవాళ తాను నిన్నటి కంటే ఎక్కువ విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నానన్నారు. నిన్నటిది ఒక కల, ఒక ప్రణాళిక? ఇవాళ మీరందరూ తమతో చేరారని.. ఈ ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. మీ అందరి మద్దతుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా విశ్వసిస్తున్నానన్నారు. ఈ తెలంగాణ రైజింగ్ నిరంతర పక్రియ..అంటూ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తూ.. తన ప్రసంగాన్ని ముగించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం ఈ సమ్మిట్ ప్రారంభ వేడుకలు ముగిశాయి. ఆనంతరం వివిధ రంగాలపై సదస్సులు ప్రారంభమైనాయి. సెమీకండక్టర్ రంగంపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. విద్యా రంగంలో గ్లోబల్ సెంటర్‌గా తెలంగాణ చర్చ గోష్టిలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.

## అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న బైకర్

తెలిపారు. ఈ ప్రమాదంలో సందీప్ అక్కడికక్కడే మృతిచెందగా సుమన్‌కు తీవ్ర గాయాలైనాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొని సందీప్ మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మార్చురీకి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సుమన్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. కాగా ప్రస్తుతం సందీప్ ఐఎన్టీయూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు దగ్గర డ్రైవర్ గా పనిచేస్తున్నాడు..

## గ్లోబల్ సమ్మిట్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు

➤ మొదటి పేజి తరువాయి

కోమటిరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు హాజరు కావాల్సిఉన్నా, ముందస్తు షెడ్యూల్ కారణంగా రాలేక పోయారు. హైదరాబాద్ ఫ్యూచర్‌సిటీ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండు రోజుల పాటు ఘనంగా జరగనుంది. ఇందుకోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సమ్మిట్‌కు 44 దేశాల నుంచి 154 మంది అతిథులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానించింది. గ్లోబల్ సమ్మిట్‌లో వివిధ అంశాలపై 27 సెషన్లలో చర్చలు జరగనున్నాయి. గ్లోబల్ సమ్మిట్‌కు ఆరు వేలమంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఓఆర్ఆర్ ఎగ్జిట్ గేటు నుంచి సమ్మిట్ వేదిక వరకు పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు చేస్తున్నారు. అతిథుల భద్రత దృష్ట్యా పోలీసులు ప్రత్యేక భద్రత చర్యలు చేపట్టారు. ఈ సమ్మిట్ ద్వారా తెలంగాణకు ఎంతో విలువైన పెట్టుబడులు వస్తాయని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది.

# రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

➤ మొదటి పేజి తరువాయి

వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళ్లు కూడా పత్తా లేరు. ఆ దరఖాస్తులను పట్టించుకున్న నాథుడే లేడు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమంది. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన గొడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు. కేసీఆర్ ప్రతి ఊరికి పల్లె దవాఖానాలు, పెద్ద పెద్ద ప్రభుత్వ హాస్పిటళ్లు కడితే, రేవంత్ రెడ్డి ప్రతి ఊరికి ఒక బారు, పబ్ పెట్టుకోమని చెప్తున్నాడు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూర్ఖుడు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు. ÷నాన్స్‌లో బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏందన్నారు. . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా' అని హరీశ్ రావు దుయ్యబట్టారు.

## మల్కాజిగిరి ప్రాంతంలో మరో రియల్టర్ హత్య

హైదరాబాద్,డిసెంబర్8హైదరాబాద్ పల్స్

హైదరాబాద్‌లో పట్టపగలే హత్యలు, దోపిడీలు, దొంగతనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీలవల పాతబస్తీలో ఓ రియల్టర్ హత్యకు గురయ్యాడు. వరుస హత్యలు, దాడులతో నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. తాజాగా మల్కాజిగిరిలో జరిగిన రియల్టర్ హత్య కలకలం రేపింది. సోమవారం ఉదయం మల్కాజిగిలోని జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న సాకేత్ కాలనీ ఫోస్టర్ బిల్లాబాంగ్ స్కూల్ సమీపంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్యకు గురయ్యారు. వెంకటరత్నం అనే రియల్టర్‌ను దుండగులు అతి కిరాతకంగా హతమార్చారు. స్కూటీపై వెళ్తున్న వెంకటరత్నంను వెంబడించిన గుర్తుతెలియని వెక్తులు.. కత్తులతో పొడిచి తుపాకీతో కాల్చి చంపారు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా, వెంకటరత్నంపై ధూల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ నమోదై ఉన్నట్లు గుర్తించారు. జంట హత్యల కేసులో నిందితుడిగా ఉన్నట్లు తేలింది. ఆయనను ప్రత్యర్థులే చంపి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

## ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

➤ మొదటి పేజి తరువాయి

వేసింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని ఆమె క్యాట్‌లో సవాలు చేశారు. దీంతో ఆమ్రపాలిని తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీలు చేసింది. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీవోపీటీ వాదించింది. హరికిరణ్ రిజర్వ్ కేటగిరీ కాబట్టి ఆయనతో ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని వివరించింది. ఈ క్రమంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## హైదరాబాద్ దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

➤ మొదటి పేజి తరువాయి

ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో మున్ముందుకు సాగిపోతోందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్ ను, టాలెంట్ ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించింది.


## మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం

➤ మొదటి పేజి తరువాయి

గీతం బెంగాల్‌లో బాగా ప్రాచుర్యం అయినట్లు మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా వార పత్రిక 'ఇండియన్ ఒపినియన్'లో డిఎంబర్ 2, 1905న రాశారు. బెంగాల్ స్వదేశీ ఉద్యమ సమయంలో బకించంద్ర రాసిన పాటను పాడటానికి లక్షలాది మంది ప్రజలు గుమిగూడి భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ పాట ఎంతగా ప్రాచుర్యం పొందింది అంటే.. ఈ గీతమే మన జాతీయ గీతంగా మారింది. ఈ పాట భావాలు గొప్పవి. ఇది ఇతర దేశాల పాటల కంటే తియ్యగా ఉంటుంది. దేశభక్తిని మేల్కొల్పడం దీని ఏకైక లక్ష్యం. ఇది భారతదేశాన్ని తల్లిగా చూస్తుంది' అని అన్నారు. రుగ్వేదంలోని శ్లోకాన్ని, రామాయణంలో రాముడు పలికిన వాక్యాలను ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. దేశమంటే మన మాతృభూమిగా కొలవడం అనాదిగా వస్తోందని, వందేమితర గీతానికి ఇవే ప్రేరణలని అన్నారు. లోక్‌సభలో వందేమాతరంపై జరుగుతున్న ప్రత్యేక చర్చ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ గతంలో జాతీయ గీతాన్ని 'తుక్డే తుక్డే' చేసినట్టు ఆరోపించారు. అలాగే, వందేమాతరంతో ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉందని నెహ్రూ పేర్కొన్నాడని చెప్పారు. సభలో 'షేమ్ షేమ్' నినాదాలు వినిపించినప్పటికీ, మోడీ వ్యాఖ్యానిస్తూ.. గత శతాబ్దంలో కొన్ని శక్తులు జాతీయ గీతానికి సర్వనాశనం చేశాయని పేర్కొన్నారు. ఆ చరిత్రను వచ్చే తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనదేనని ప్రధాని మోడీ అన్నారు. 1937లో మహమ్మద్ అలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్ వందేమాతరానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిందని ప్రధాని మోడీ గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్, నెహ్రూలు ఆ పోరాటాన్ని ఎదిరించ కుండా, వందేమాతరం పై విచారణకు ఆదేశాలు జారీ చేశారని విమర్శించారు. జిన్నా ఆందోళన తరువాత సుభాష్ చంద్ర బోస్‌కు నెహ్రూ రాసిన లేఖలో- వందేమాతరం మొత్తం చదివిన తరువాత అది ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని భావిస్తున్నానని ఆయన వెల్లడించారు. అలాగే, అత్యవసర పరిస్థితి కాలాన్ని గుర్తు చేసుకుంటూ.. వందేమాతరం 50 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి దేశం మొత్తం బ్రిటిష్ వారి పాలనలో ఉండగా.. 100 ఏళ్లు పూర్తి అయ్యే సమయానికి దేశంలో అత్యవసర పరిస్థితి దేశాన్ని కబలించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను జైలులో పెట్టిన ఆ కాలం భారత చరిత్రలో బ్లాక్ డేస్ గుర్తించబడిందని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. అయితే, వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆ గీతానికి గౌరవం తిరిగి తీసుకురావాల్సిన సమయం ఇదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. 1875లో బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ రచించిన ఈ గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరిగా నిలిచిందని ప్రశంసించారు. వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభల్లో 10 గంటల ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసింది.

# ప్రజా ఆశీర్వాదంతోనే అభివృద్ధి సాధ్యం

- తాళ్లగూడ గ్రామం సర్పంచ్ అభ్యర్థి సట్లపల్లి గోవిందు గౌడ్
- బ్యాట్ గుర్తుకు ఓటెయ్యాలని వినతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, షాద్నగర్ :**

నందిగామ మండలంలోని తాళ్లగూడ గ్రామపంచాయతీకి చెందిన సట్లపల్లి గోవిందు గౌడ్ కాంగ్రెస్ పార్టీ తరపున బ్యాట్ గుర్తుతో ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున రాబోయే మూడు సంవత్సరాలు తమ గ్రామపంచాయతీని వివిధ రూపాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అండతో అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలో ఉన్న సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్, వీధి దీపాలు లాంటి ప్రధాన సమస్యలని శాశ్వత నిర్మూలనకై దోహదపడతానని, గ్రామంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి వారి సమస్యల పరిష్కారానికై ఎల్లప్పుడూ ముందుంటానని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో కూడా తను ఎంతోమందికి ఆర్థికంగా మరియు సామాజికంగా, ఇతరత్ర సమస్యలని పరిష్కరించానని, ఎప్పుడు ఎవరిని ఎలాంటి సహాయం అడగలేదని, అభివృద్ధిని ఆకాంక్షించే ప్రజలందరూ తనకు కేటాయించిన బ్యాటు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ ప్రజలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మల్లాపురం మారింత అభివృద్ధి చెందలంటే కర్రే వెంకటయ్యను గెలిపియాలి : గొంగిడి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :**

యాదగిరిగుట్ట స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పరిధిలో మల్లాపురం గ్రామం లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కర్రె వెంకటయ్య "కత్తెర" గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి రోడ్ షో ప్రజలను ఉద్దేశించి మాట్లాడరు. వార్డు సభ్యులు తో సహా 1వ వార్డ్ లో పిట్టల జహంగీర్ 2వ వార్డ్ సభ్యులు లో శిఖ శ్రీనివాస్ 3వ వార్డ్ సభ్యులు సుగుణ 4వ వార్డ్ సభ్యులు గుళ్ళేని భాస్కర్ 5వ వార్డ్ సభ్యులు బరిగే స్నేహ రాజు, 6వ వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్ ,7వ వార్డ్ సభ్యులు ఒగ్గు స్వాతి, 8వ వార్డ్ సభ్యులు మానుపాటి రాములు, 9వ వార్డ్ సభ్యులు మోటే రాములమ్మ, 10వ వార్డ్ సభ్యులు కొండం సిద్ధులు, 11వ వార్డు గోపి పద్మ, 12వ వార్డ్ సభ్యులు, గోపి ఎల్లయ్య వార్డు మెంబర్లను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. మల్లాపురం గ్రామానికి ఎంపీటీసీగా మరియు సర్పంచ్ గా చేసిన అభివృద్ధి చిరస్మరణీయంగా నిలిచిపోయే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అంతేకాకుండా కర్రె వెంకటయ్య సతీమణి కర్రె కమలమ్మ ఎంపీటీసీగా, జడ్పిటిసి గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. కాబట్టి అభివృద్ధి జరగాలంటే కర్రె వెంకటయ్య సర్పంచ్ గా గెలిస్తేనే మల్లాపురం మరింత అభివృద్ధి జరుగుతుందని భావిస్తూ అలాగే ప్రతి సమస్యపై ప్రశ్నించే స్వభావం కలిగిన వ్యక్తి 6వ వార్డు సభ్యులు కర్రే చంద్రశేఖర్ గా పేరు ఉంది గ్రామంలో మెడికల్ కాలేజ్ ఉద్యమము మరియు సాగు త్రాగునీటిపై పోరాడిన వ్యక్తిగా గ్రామ ప్రజలు ఆదరించి గెలిపిస్తారని నమ్మకంతో ఉన్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గౌడ శ్రీశైలం, రిగే నర్సింహులు, కారింగుల కిష్టయ్య, శిఖ నర్సింహులు గ్రామ ప్రజలు యువకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్య పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం

- జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్ల) శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించడంలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. పోలింగ్‌కు ఒక రోజు ముందుగానే మైక్రో అబ్జర్వర్లు తమ తమ పోలింగ్ స్టేషన్లకు చేరుకుని ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. పోలింగ్ ప్రారంభానికి ముందు, పోలింగ్ సమయంలో, పోలింగ్ ముగిసిన తరువాత ప్రతి దశలోనూ సూక్ష్మంగా పరిశీలించి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో జరిగే ప్రతి అంశాన్ని నిశితంగా గమనించి, ఎన్నికల నియమావళి ఖచ్చితంగా అమలవుతున్నదేనా అనే విషయాన్ని అంచనా వేసి తగిన నివేదికను సాధారణ పరిశీలకులకు సమర్పించాలని శ్రీరామ్ ఆదేశించారు. ఎలాంటి అనుచిత చర్యలు, నిబంధనల ఉల్లంఘనలు గమనించిన వెంటనే సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలో స్వేచ్ఛా, నిష్పాక్షిక, పారదర్శక ఎన్నికల నిర్వహణకు సూక్ష్మ పరిశీలకుల సేవలు అత్యంత ముఖ్యమైనవని ఈ సందర్భంగా నోడల్ అధికారి హితవు పలికారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సాయి కృష్ణ, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవయే పరమేశ్వరుని సేవగా మీ ముందుగు వస్తున్న బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

- తుర్కపల్లి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బోయిని కృష్ణ ముదిరాజ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బోయిని కృష్ణ ముదిరాజ్ సోమవారం తుర్కపల్లి గ్రామంలో ర్యాలీ, భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రజాసేవయే పరమేశ్వరుని సేవగా మీ ముందుకు వస్తున్నానని బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని తుర్కపల్లి గ్రామ ఓటర్లను కోరారు. గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని అని అన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల పైన పరిశుభ్రత, పారిశుద్ధ్యం పైన ప్రత్యేక దృష్టి పెడతానని అన్నారు. ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేసి నిరంతరం ఆరోగ్యశాఖ సహకారంతో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. మీ అమూల్యమైన ఓట్లను వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్ర రెడ్డి . మండల పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, వార్డ్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రులకు చేయూతనిచ్చిన పూర్వ విద్యార్థులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :**

అలేరు ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అనేది ఎంత నిజమో స్నేహితుడిని గుర్తుపెట్టుకోవడం కూడా అంతే నిజం అని మొన్న అకాల మరణం చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన పంజాల సోమయ్య గౌడ్ చిన్ననాటి ఎస్ఎస్సి బ్యాచ్ 1979-80 క్లాస్మేట్స్ గుర్తుపెట్టుకున్నారు. మిత్రుడు అకాలమరణం పొందిన విషయం తెలుసుకుని ఎక్కడెక్కడో ఉన్న కొంతమంది స్నేహితులు వగ్గు విజయ లక్ష్మి, మద్ది సంధ్య, కోటగిరి ఎల్లమ్మ, అనుముల విజయలక్ష్మి, బాలకుల్ల స్వరూప, చిలుకూరి విజయలక్ష్మి, గోధుమకుంట సరళ, పాపకారి నర్సింహారెడ్డి చనిపోయిన మిత్రుని కుటుంబానికి తమ భాద్యతగా అండగా నిలిచి వారికి ఆర్థిక సహాయం చేయడం చాలా అభినందనీయం చిన్ననాటి మిత్రులను గుర్తుంచుకొని వారికి సహాయ సహకారాలు అందిచడం మానవధర్మం అని వారు మీడియాతో తెలిపారు. ఇంకా ఎవరైనా మానవ హృదయంతో సహకరించేవారు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ముస్కానిపేట గ్రామ సర్పంచుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కోమటి రెడ్డి భాస్కర్ రెడ్డికి సన్మానం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, అక్టోబర్ 08, ఇల్లంతకుంట :**

ఇల్లంతకుంట మండలం ముస్కాని పేట సర్పంచ్ గా కోమటి రెడ్డి భాస్కర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కందికట్కూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బిగుల్ల విజయ్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య, మాజీ ఎంపిటిసి యాస తిరుపతి, కందికట్కూరు కాంగ్రెస్ పార్టీ సభ్యులు భూమల్ల మల్లయ్య, రంగు రజిని, మహేష్, మల్లేశం, మల్లయ్య, శేఖర్, ప్రభాకర్, సిద్ధం కరుణాకర్, బిగుల్ల పరుశరాం, న్యాలం పర్శరాం, పబ్బతి శ్రీనివాస్, బిగుల్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కోనాపూర్ ఉన్నత పాఠశాలలో కంప్లైంట్ బాక్స్‌ల ఏర్పాటు




**హైద్రాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, బాల్కొండ :**

నిజామాబాద్ జిల్లా కమ్మరపల్లి మండలం కోనాపూర్ ఉన్నత పాఠశాలలో బాలికా సాధికారత మరియు కౌమార రక్షణ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఈవ్ టీజింగ్ మరియు ఇతర సమస్యల కోసం మరియు మధ్యాహ్నం భోజన పథకంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల కోసం ఫిర్యాదు పెట్టెలు ఏర్పాటు చేయడం జరిగింది. క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం కంప్లైంట్ బాక్స్ తెరిచి సమస్యలకు పరిష్కారం సూచించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు చౌడారపు రాంప్రసాద్ తెలిపారు.

పాఠశాల స్థాయిలో పరిష్కరించే సమస్యలు సంబంధితుల తల్లిదండ్రులకు తెలిపి పరిష్కరించడం జరుగుతుందని, తీవ్రమైన సమస్యలు కమ్మర్పల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

విద్యార్థుల తమ పేర్లు రాయకుండా సమస్యలు రాసి రహస్యంగా బాక్స్ లో వేసే ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న చందు నాయక్

- అడుగడుగునా మహిళలు హారతులతో స్వాగతం
- నువ్వే రావాలి నువ్వే కావాలి నీతోటే అభివృద్ధి సాధ్యం
- సారపాక హ్యాట్రిక్ దిశగా ప్రచార హెూరు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామ పంచాయతీ ఎన్నికల లో సారపాక ఇండిపెండెంట్ అభ్యర్థి ధారావత్ చందు నాయక్ సర్పంచ్ ఎలక్షన్ ప్రచారంలో దూసుకుపోతున్న చందు నాయక్ పంచాయతీ లో గడప గడపకు ఇంటింటికి తిరుగుతూ మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుపై ఓటువేసి సర్పంచ్ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరుతున్నాను. వందల మంది డ్రెస్ కోడ్ తో ర్యాలీ నిర్వహించగా పురవీధులు దద్దరిల్లాయి. బ్యాట్ గుర్తుకి ఓటు వేద్దాం గ్రామ అభివృద్ధికి బాటేద్దాం అంటూ అభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల బరిలోకి ముత్యాలమ్మ పేట బసప్ప క్యాంపు వార్డు నెంబర్తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన సర్పంచ్ స్వాతంత్ర అభ్యర్థి బాధావత్ చందు నాయక్. సందర్భంగా చందు నాయక్ సతీమణి విజయలక్ష్మి రిక్షా కాలనీ మేడే కాలనీ గణేష్ కాలనీ మజీద్ రోడ్ సారపాక మెయిన్ రోడ్డు వరకు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను బ్యాట్ గుర్తుకి ఓటు వేసి చందు నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన స్వతంత్ర అభ్యర్థి ధారావత్ చందు నాయక్. వారి సతీమణి విజయలక్ష్మి. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ మా నాన్న ధరావత్ రాజు నాలుగు సార్లు సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందారని 4 సార్లు సర్పంచ్ చేసిన చరిత్ర ఉందని గతంలో దారావత్ చందు నాయక్ రెండుసార్ల సర్పంచ్ గా చేయడం జరిగింది మూడోసారి సర్పంచ్ గా విజయం సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. హ్యాట్రిక్ సాధించి చరిత్ర సృష్టిస్తానని ధీమా వ్యక్తం చేసిన స్వతంత్ర అభ్యర్థి ధారావత్ చందు నాయక్. గుడులు చర్చిలు మసీదులకు వెళుతూ సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించాలని ఓటును అభ్యర్థిస్తున్న



చందు నాయక్. గెలిచిన వెంటనే పెండింగ్లో ఉన్న సిసి రోడ్లన్నీ పూర్తి చేస్తానని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిస్థాయిలో పునరుద్ధానన్న చేస్తానని వీధి దీపాలు తాగునీటి సమస్య పరిష్కరిస్తానని నిరంతరం సారపాక గ్రామపంచాయతీ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని సర్ప ర చేస్తానని పాత బోర్లు మరమ్మత్తులు చేసి అవసరం ఉన్న కాడ కొత్త బోర్లను ఏర్పాటు చేస్తానని ఐటిసి ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశాలు కల్పిస్తానని వారానికి ఒకరోజు గ్రామ శుద్ధతపై సమీక్ష నిర్వహిస్తానని రైతులకు విత్తనాలు ఎరువులు సమస్య లేకుండా వాటిని అందుబాటులోకి తీసుకొస్తానని ప్రతి మూడు నెలలకు గ్రామ సభను నిర్వహిస్తానని వ్యక్తిగత అవసరాలను గ్రీవెన్స్ డే సెల్ ద్వారా పరిష్కరిస్తానని సారపాకను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని స్వతంత్ర అభ్యర్థి ధారావత్ చందు నాయక్ వార్త తరంగాలు ప్రతినిధితో మాట్లాడుతూ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల అభ్యర్థులు సర్పంచ్ అభ్యర్థి చందు నాయక్ వివిధ వార్డుల అభ్యర్థులు వారి సతీమణి విజయలక్ష్మి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పటేల్ గూడెం రాష్ట్రంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా

- గ్యార రాజు సిపిఎం బిఆర్ఎస్ బలపరిచిన పటేల్ గూడెం సర్పంచ్ అభ్యర్థి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :**

ఆలేరు మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో సోమవారం రోజున సిపిఎం, బిఆర్ఎస్ పార్టీలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గ్యార రాజు తనను గెలిపించాలని గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా గ్యార రాజు గ్రామస్తులతో మాట్లాడుతూ తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి సంబంధించిన రోడ్ మ్యాప్ ను గ్రామస్తులకు వివరించారు. రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు తెచ్చుకోవడమే తన లక్ష్యమన్నారు. నేను చదువుకున్న చదువుకు. సార్ధకత అప్పుడే ఏర్పడుతుందన్నారు.

ప్రధానంగా గ్రామంలో ఉన్న మౌలిక సమస్యలు తీరుస్తామని గ్రామంలో ఉన్న తాగు సాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని దీంతోపాటుగా 1) గ్రామంలో సొంత ఖర్చులతో గ్రంథాలయం, లైబ్రరీ ఏర్పాటు, 2) ప్రభుత్వ పాఠశాలలో క్రీడల ప్రోత్సాహం కోసం ఆగస్టు 15 జనవరి 26 సందర్భంగా విద్యార్థులకు బహుమతుల ప్రధానం. 3) పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులకు మొదటి బహుమతి 3000 రెండో బహుమతిగా 2000 చొప్పున ఇస్తామని, 4) వచ్చే బతుకమ్మ పోటీల వరకు గ్రామంలోని అన్ని మహిళా సంఘాలకు డీజే బాక్సులు బహుమతి ఇస్తామని. 5) ప్రతి సంక్రాంతి ముగ్గుల



పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి 5000 రూపాయల బహుమతి అందిస్తామని, 6) మరణించిన వారి పార్థివ దేహాలను ఉంచడం కోసం ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు చేస్తామని 7) స్మశాన వాటికకు వైకుంఠ రథం ఏర్పాటు చేసి కుటుంబంలో వ్యక్తిని కోల్పోయిన వారి బాధను పంచుకోవడంలో భాగస్వామ్యం అవుతానని 8) యువత గేమ్స్ ఆడుకోవడం కోసం కొన్ని స్పోర్ట్స్ ఐటమ్స్ జిమ్ ఏర్పాటు చేస్తామని 9) గ్రామ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఆయన తమ ఐదు సంవత్సరాలపాటు పదవీకాలం సంబంధించిన కార్యక్రమాల రూట్ మ్యాప్ ను గ్రామ ప్రజలకు తెలియజేశారు.

నేను ప్రకటించిన ఈ పనులు చేయకుంటే రెండేళ్లకు గ్రామ ప్రజలు నన్ను రాజీనామా కోరిన చేయడానికి సిద్ధమన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎంఏ ఇక్బాల్, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, బిఆర్ఎస్ నాయకులు గ్యార శోభారాణి, గ్యార సూరి, బండ జహంగీర్, ఎంటిక మధు, బండ్ల శ్రీధర్, గ్యార భాస్కర్, పొన్నం లక్ష్మయ్య, నిడిగొండ వాలి, మామిడాల భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, వసుపరి ఆంజనేయులు, గ్యార యాకోబు, గ్యార ఏలీయా, గ్యార సూర్యనారాయణ, గ్యార వజ్రమ్మ, కాల్వ గౌతమి, కాల్వ సాయి రెడ్డి, బొమ్మ కంటి రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశం మేరకు స్థానిక ముఖ్య నాయకుల సమావేశం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :**

ఆలేరు పట్టణంలోని ఇందిరా కాంగ్రెస్ భవనంలో పార్టీ అధిష్టానం మరియు స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య ఆదేశం మేరకు స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలను పురస్కరించుకొని ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడము జరిగింది.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శులు పల్లె శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...... అన్ని గ్రామ పంచాయతీ సర్పంచులను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరడం జరిగినది. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎలక్షన్స్ లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, మహిలా గ్రూపులకు వడ్డీ లేని రుణం, అందరికీ 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూపాయలు 500 ల కే గ్యాస్ సిలిండర్, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగ నియామకాలు చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైంది కాబట్టి. గ్రామాల్లో అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుంది కాబట్టి అధికార పార్టీ బలపరిచిన సర్పంచ్ లను గెలిపించుకుంటే స్థానిక శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తో గ్రామాలను అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమం టిపిసిసి ప్రధాన కార్యదర్శులు జనగామ ఉపేందర్ రెడ్డి, పల్లె శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగినది.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.ఏ. ఎజాజ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొం డ్రాజు వెంకటేశ్వరరాజు, ఆలేరు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కట్టెగుమ్ముల సాగర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి, ముదిగొండ శ్రీకాంత్, శ్రీశైలం, బండి నాగయ్య, నాగిళ్ల కర్ణాకర్ రెడ్డి, ఆలేటి పాండు, ఎండి బాబా, మొదలగు వారు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జోరుగా ప్రచారం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :**

రాజపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎర్రగోకుల జస్వంత్ సోమవారం జోరుగా ప్రచారం చేశారు.

ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని ఎర్రగోకుల జస్వంత్ ఓటర్లకు తెలిపారు.

## దత్తాయపల్లిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి

- జేరిపోతుల కరుణాకర్ను అత్యధిక మెజారిటీతో
- తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి యువకుడు విద్యా వంతుడు జేరిపోతుల కరుణాకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ముమ్మర ప్రచారం నిర్వహించినట్లు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు.

గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బాగంగా సోమవారం నాడు గ్రామంలోని ఇంటింటికి తిరిగి యువకులను, మహిళలను ప్రజలను కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి యువకుడు విద్యా వంతుడు జేరిపోతుల కరుణాకర్ ను గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ రథ సారథి బీర్ల ఐలయ్య నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వం ప్రజలకు ఆరు గ్యారంటీలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అందించాలని కృషి చేస్తుందని పేర్కొన్నారు.

అందుకే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థినే గెలిపించుకుంటే గ్రామం అభివృద్ధి చెందుతుందని చెప్పారు.


Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editors Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రచార హెూరులో గుగులోత్ కిషోర్ శివరామ్ నాయక్

- మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి గెలిపించండి
- మీరు అనుకున్న దాని కంటే ఎక్కువ అభివృద్ధి చేసి చూపిస్తా
- టీడీపీ, సీపీఎం, సీపీఐ బలపరచిన సారపాక మేజర్ గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
డిసెంబర్ 11 న జరగనున్న సారపాక గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రతి పాదించి తెలుగుదేశం పార్టీ, సీపీఎం, సీపీఐ పార్టీల బలపర్చిన ప్రజా కూటమి అభ్యర్థిగా
విస్తృతంగా పర్యటిస్తున్న సర్పంచ్ అభ్యర్థి కిషోర్ నాయక్. ముత్యాలంపేట బసప్ప క్యాంపు శివం టాకీస్ మీదిగా భారీ ర్యాలీతో గోదారమ్మ క్యాంప్ శ్రీరాంపురం కాలనీ వరకు వెళ్లారు వార్డ్ నెంబర్లు భారీ ఎత్తున ర్యాలీతో హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషోర్ నాయక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మీలో ఒకడిగా ఉంటూ సారపాక పట్టణంలో ప్రతీ ప్రదేశంలో పర్యటిస్తూ సారపాకలోని సమస్యలు అన్ని గమనించాను. మీ యొక్క అభిష్టాలను తెలుసుకున్నాను. మీ అందరి ఆశీర్వాదంతో నన్ను సారపాక సర్పంచ్ గా గెలిపిస్తే సారపాక పట్టణంలోని ప్రతీ మారుమూల ప్రాంతానికి కూడా సిమెంటు రోడ్లు వేయిస్తాము. ప్రతీ ప్రాంతానికి డ్రైనేజీలు నిర్మించి, మురుగు నీటి నిర్వహణ చేపడుతాం. సారపాకలో ఇంటర్ అండ్ డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు కృషి చేస్తాం.
ఈ ఎస్ ఐ హాస్పిటల్ నిర్మాణం చేపడుతాము. పారిశుధ్య ప్రణాళిక పక్కాగా అమలు పరచి స్వచ్ఛ సారపాక ను నిర్మిస్తాం. పచ్చదనాన్ని అభివృద్ధి చేస్తాం. ఎవరికీ అభ్యతరం లేని రీతిలో ఇంటిపన్నుల సమస్యను పరిష్కరిస్తాం. ఇంటి నిర్మాణానికి బ్యాంకు లోను ఇచ్చుటకు ముందుకు వారు వచ్చిన ఎడల గ్రామ పంచాయతీ నుండి సహకరిస్తాం. గ్రామ పంచాయతీ పరిధిలో సమస్యల పరిష్కారానికి హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి నిర్ణీత కాల వ్యవధిలో సమస్యలు పరిష్కరిస్తాం.
ప్రతీ ప్రదేశానికి వీధి లైట్లు ఏర్పాటు చేసి సక్రమంగా నిర్వహిస్తాం. పెన్షన్లు, తదితర ప్రభుత్వ పథకాల కొరకు ప్రజల సహాయార్థం గ్రామ పంచాయతీలో సహాయకేంద్రం ఏర్పాటు చేస్తాం.సుదీర్ఘకాలం నుండి పరిష్కారానికి నోచుకుని స్మశాన వాటిక సమస్యను తీరుస్తాం. అన్ని సౌకర్యాలతో పార్కును నిర్మిస్తాం.ఇంటర్నెట్తో కూడిన డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేస్తాం, పోటీ పరీక్షలకు అవసరం అయిన పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచుతాం. సీనియర్ సిటిజన్స్కు కార్యాలయం ఏర్పాటు చేసి, వారి కాలక్షేపానికి కావల్సిన సౌకర్యాలు సమకూర్చుతాం. యువత స్వయం ఉపాధికి కావల్సిన శిక్షణ అందజేస్తాం.
ఐటీసీ కర్మాగారంలో స్థానిక యువతకు ప్రాధాన్యతాకు ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. వారంతపు సంతకు సరియైన స్థలం ఎపిక చేసి అన్ని సామాన్లులతో సంతను నిర్వహిస్తాం అని సారపాక సర్పంచ్ అభ్యర్థి కిషోర్ నాయక్ అన్నారు.

# 10వ వార్డులో హెూరాహెూరీగా 'తోట అశోక్ ప్రచారం : సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, రామారెడ్డి :**
మండల కేంద్రంలోని రామారెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో 10వ వార్డులో రాజకీయ వాతావరణం వేడెక్కింది. 10 వ వార్డు మెంబర్ అభ్యర్థిగా బరిలోకి దిగిన తోట అశోక్ తన మద్దతుదారులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ప్రజల నుండి విశేష స్పందన లభించిందని ఆయన వర్గీయులు తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ప్రచారం, వార్డులోని ప్రధాన వీధుల గుండా, కాలనీల్లో విస్తృతంగా సాగింది. తోట అశోక్, స్థానిక సమస్యలైన తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలపై ప్రధానంగా దృష్టి సారించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వార్డు అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. హామీలు మరియు లక్ష్యాలు : ప్రజలను నేరుగా పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. "నాకు ఒక అవకాశం ఇస్తే, వార్డులోని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని, ఒక నెలలోపే ప్రగతిని చూపిస్తానని" ఆయన హామీ ఇచ్చారు. యువత మరియు మహిళల నుండి ఆయన ప్రచారానికి మంచి మద్దతు లభించింది. చాలా కాలంగా మా10 వార్డులో సమస్యలు పేరుకుపోయాయి. కొత్తగా పోటీ చేస్తున్న తోట అశోక్ సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీలు ఇస్తున్నారు, ఆయన గెలిస్తే మంచి జరుగుతుందని ఆశిస్తున్నాము" అని స్థానిక గ్రామ వార్డు సభ్యులు అభిప్రాయపడ్డారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో, స్వతంత్ర అభ్యర్థులు తమ ప్రచారం మరింత వేగాన్ని పెంచారు. 10వ వార్డులో విజయం ఎవరిని వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అనంతరం తోట అశోక్ మాట్లాడుతూ 10వ వార్డు ప్రజలకు మీ యొక్క అమూల్యమైన ఓటు బ్యాలెట్ పేపర్లో ఉన్న 1వ నంబర్ సీరియల్ లో ఉన్న గౌన్ గుర్తుకు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా శిరస్సు వంచి నమస్కరిస్తున్నారని 10వ వార్డు అభ్యర్థి తోట అశోక్ తెలిపారు.

# గుట్కా ప్రపంచంగా మారిన కాకినాడ జిల్లా

- పట్టణాలు నుండి పల్లె వరకు ప్రతి షాపులోనూ దర్శనమిస్తున్న గుట్కా
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న దళారులు
- చూచి చూడనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, కాకినాడ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08 :**
దేశంలో ఎక్కడ చూసినా కల్తీ ప్రపంచం బడా బాబుల కనుసన్నల్లో జరుగుతుంది. తినేది త్రాగేది వేసుకునేది రాసుకునేది మొహానికి పూసుకునేది తయారు చేయడంలో చైనా ను మించి పోయినవారుగా ఉన్నారు. ఇప్పటికే దేశ జనాభాలో సగానికి పైగా పొగాకు భారిన పడి ప్రాణాలు కోల్పోయారు. కొంతమంది మద్యానికి బానిసలై కుటుంబాలలో సంతోషం అనేది లేకుండా గడుపుతున్నారు.
ఒరిస్సా బెంగాల్ వంటి రాష్ట్రాలలో పరిమితులు లేకుండా వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు వారి జీవనశైలిలో గుట్కాను వాడటం అనేది జరుగుతుంది. వారి అలవాట్లను ప్రతి రాష్ట్రంలోని ప్రజలు అలవర్చుకునేలా గుట్కాను తయారుచేసే కంపెనీలు పెద్ద పెద్ద సినీ సెలబ్రిటీలకు కోట్ల రూపాయలు వెచ్చించి దేశానికి మేలు చేసే కార్యక్రమం లా టెలివిజన్ల ద్వారా వీక్షకులకు కనిపింపుగా చూపించి చాప కింద నీరులా ప్రతి ఒక్కరు గుట్కా బారిన పడేలా చేస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితులను బట్టి చూస్తే దేశంలో పొగాకు మద్యం వీటిని దాటి గుట్కా ముందు వరుసలో ఉంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. పట్టణాలు పల్లెటూర్లు అనేది లేకుండా ప్రతి చిన్న దుకాణంలో కూడా విచ్చలవిడిగా గుట్కా అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రతి ఒక్క వ్యాపారిపై కఠినమైన చర్యలు తీసుకుని నియోజకవర్గం లోని గుట్కా నిర్మూలన చేయాలని దానికి సంబంధించిన అధికారులు గుట్కాపై దృష్టి సారించాలని రిటైర్డ్ ఉద్యోగస్తులు సీనియర్ సిటిజన్స్ వారి ఆలోచనలను పత్రిక ముఖంగా తెలియజేశారు.

## సంత మల్లన్న స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, వేల్పూరు :**
నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలోని సంత మల్లన్న జాతర సోమవారం ఎంతో శోభాయమానంగా ప్రారంభమైంది. ప్రతి ఏడాది విశేషంగా నిర్వహించే ఈ జాతరకు ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మల్లన్న స్వామిని దర్శించుకొని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయ పురోహితులు ఆయనకు ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం జాతర ఏర్పాట్లు, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు. మల్లన్న జాతర ఇంకా రెండు రోజులు కొనసాగనుంది. భక్తుల రద్దీ మరింతగా పెరిగే అవకాశముందని నిర్వాహకులు తెలిపారు.

## అక్రమ నగదు,మద్యం రవాణాను సమర్ధవంతంగా అరికట్టాలి

- భద్రాచలం ఎస్.ఎస్.టి చెక్పోస్టును తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- పోలింగ్ పూర్తయ్యే వరకు చెక్పోస్టుల వద్ద పనిచేసే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
సోమవారం నాడు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భద్రాచలం బ్రిడ్జి పాయింట్ నందు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టి (స్టాటిక్ సర్వేలెయన్స్ టీం) చెక్పోస్టును తనిఖీ చేశారు. చెక్పోస్టు నందు అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీలను పరిశీలించారు.
ఈ సందర్భంగా చెక్పోస్టు వద్ద పనిచేసే అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు,మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికారులు భాధ్యతగా వ్యవహారించాలని అన్నారు.
జిల్లా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఈ సందర్భంగా ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సై సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

## బసంతపురం గ్రామ ప్రజలందరి మధ్యన చిందు కళాకారుడు పిల్లుట్ల ముకుందం ఘనంగా జన్మదిన వేడుకలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :**
రాజపేట మండలం బసంతపురం గ్రామంలో చిందు కళాకారుడు పిల్లుట్ల ముకుందం జన్మదినాన్ని బసంతపురం గ్రామ ప్రజలందరూ కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో రాజపేట భారతీయ జనతా పార్టీ మండల జనరల్ సెక్రెటరీ మెండు భగవాన్ రెడ్డి మాట్లాడుతూ.... మరుగున పడుతున్న ప్రాచీన కలని ఎన్ని కష్టాలు వచ్చినా ఆర్థిక ఇబ్బందులు ఎదురైన తన ఆటపాటలతో రాష్ట్రం మొత్తం తిరుగుతూ ప్రాచీన కలను కాపాడడం ఎంతో గొప్ప విషయమని అదే విధంగా అతనికి రాష్ట్రంలో ఎన్నో అవార్డులు కీర్తి ప్రతిష్టలు మరి ఎన్నో రాష్ట్ర అవార్డులు పొందడం జరిగింది.
కావున అతని కలలు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన గుర్తింపు ఇచ్చి కలకారులను ప్రోత్సహించాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల గ్రామశాఖ అధ్యక్షుడు మెండు మణికుమార్ రెడ్డి, భీమగాని, శివ గౌడ్, గుళ్లపల్లి వెంకటేష్ గౌడ్, మెండు ప్రవీణ్ రెడ్డి, గుల్లపల్లి రాజు గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు కార్యక్రమం

- 10వ తారీకు న జరగబోవు కోటి సంతకాల కార్యక్రమానికి హాజరు అవ్వాలని యువతకు పిలుపు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, కాకినాడ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08 :**

పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి చెరుకువాడ రంగనాథరాజు ను పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గుడాల హరి గోపాల్ మరియు వై ఎస్ ఆర్ సి పి నాయకుల తో పాలకొల్లు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఈనెల 10వ తారీఖున జరగబోయే ఆచంట నియోజకవర్గం నుండి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని విజయవంతం చేసి వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపే ఏర్పాట్లపై నియోజకవర్గాల పెద్దలతో కలసి కార్యకర్తల కు విద్యార్థుల కు తల్లిదండ్రులకు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యే రీతిగా అందరితో మాట్లాడి కూటమి ప్రభుత్వం యువతకు చేస్తున్న అన్యాయాన్ని వివరించి వారి భవిష్యత్తు ను, రాష్ట్ర పాలకులు నీరుగార్చి వారి సొంత స్వలాభం కొరకు కాలేజీల ప్రైవేటీకరణ పై శ్రద్ధ చూపిస్తున్నారని, రాష్ట్రంలో దళితుల మీద అనేక దాడులు జరుగుతున్న పట్టించుకోని ప్రభుత్వాలు, గర్భిణీ స్త్రీలను అమానుషంగా కడతేర్చే హాస్పిటల్ ను చిన్న పిల్లలపై జరుగుతున్న దాడులను ఖండించలేని నియంత్రించలేని ఈ కూటమి ప్రభుత్వ పాలకుల చేతకాని పాలనను ప్రజలు తెలుసుకున్నారని అందుకే కోటి సంతకాల కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగించి మీరు పెట్టే ప్రతి సంతకం తోటి ప్రభుత్వ పునాదులు కదిలి ప్రైవేటీకరణను నిలుపుదల చేసేలా మీ అంగీకారం తెలియజేయమని పాలకొల్లు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం లో మాట్లాడిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు మరియు ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీకృష్ణంరాజు

ఈ కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి చెరుకువాడ రంగనాథరాజు పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గుడాల హరి గోపాల్ తో పాటు వైసిపి కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఒక్కసారి ఆవకాశాం ఇవ్వండీ మీరు అనుకున్న దాని కంటే ఎక్కువ అభివృద్ధి చేసి చూపిస్తా

- బీజేపీ సర్పంచ్ అభ్యర్థి రేగొండ మాధవులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :**

రాజపేట మండలం రేణికుంట గ్రామంలో డిసెంబర్ 11 న జరగనున్న రేణికుంట గ్రామ పంచాయతీ ఎన్నికలలో బిజెపి పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థిగా విస్తృతంగా పర్యటిస్తున్న సర్పంచ్ అభ్యర్థి రేగొండ మాధవులు వార్డ్ సభ్యులు, ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రేగొండ మాధవులు విలేకర్ల తో మాట్లాడుతూ........ గత కొన్ని సంవత్సరాలుగా మీలో ఒకడిగా ఉంటూ రేణికుంట గ్రామంలో ప్రతీ ప్రదేశంలో పర్యటిస్తూ రేణికుంట లోని సమస్యలు అన్ని గమనించాను. మీ యొక్క అభిష్టాలను తెలుసుకున్నాను. మీ అందరి ఆశీర్వాదంతో నన్ను రేణికుంట సర్పంచ్ గా "ఫుట్‌బాల్" గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే రేణికుంట గ్రామం లోని ప్రతీ ప్రాంతానికి కూడా సిమెంటు రోడ్లు వేయిస్తాను. ప్రతీ ప్రాంతానికి డ్రైనేజీలు నిర్మించి, మురుగు నీటి నిర్వహణ చేపడుతా పారిశుధ్య ప్రణాళిక పక్కాగా అమలు పరచి స్వచ్ఛ రేణికుంట ను నిర్మిస్తా పచ్చదనాన్ని అభివృద్ధి చేస్తా ఎవరికీ అభ్యతరం లేని రీతిలో ఇంటిపన్నుల సమస్యను పరిష్కరిస్తా ఇంటి నిర్మాణానికి బ్యాంకు లోను ఇచ్చుటకు ముందుకు వారు వచ్చిన ఎడల గ్రామ పంచాయతీ నుండి సహకరిస్తా. గ్రామ పంచాయతీ పరిధిలో సమస్యల పరిష్కారానికి హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి నిర్ణీత కాల వ్యవధిలో సమస్యలు పరిష్కరిస్తా. ప్రతీ ప్రదేశానికి వీధి లైట్లు ఏర్పాటు చేసి సక్రమంగా నిర్వహిస్తా. పెన్షన్లు, తదితర ప్రభుత్వ పథకాల కొరకు ప్రజల సహాయార్థం గ్రామ పంచాయతీలో సహాయకేంద్రం ఏర్పాటు చేస్తా. ఇంటర్నెట్తో కూడిన డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేస్తాం, పోటీ పరీక్షలకు అవసరం అయిన పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచుతాం. సీనియర్ సిటిజన్స్ కు కార్యాలయం ఏర్పాటు చేసి, వారి కాలక్షేపానికి కావల్సిన సౌకర్యాలు సమకూర్చుతాం. యువత స్వయం ఉపాధికి కావల్సిన శిక్షణ అందజేస్తా. అని రేణికుంట సర్పంచ్ అభ్యర్థి రేగొండ మాధవులు అన్నారు.



## రామారెడ్డి 11వ వార్డులో రసవత్తరంగా ఎన్నికల పోరు

- సమస్యలపై పూర్తి అవగాహనతో బీపేట్ రంజిత్ ప్రచారం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, రామారెడ్డి :**

మండల కేంద్రంలోని రామారెడ్డి పట్టణంలో 11వ వార్డులో ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది. ఇక్కడ వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్న బీపేట్ రంజిత్ స్థానిక సమస్యలపై తనకున్న పూర్తి అవగాహనతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. వార్డులో నెలకొన్న ప్రధాన సమస్యలను ఎత్తిచూపుతూ బీపేట్ రంజిత్ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా, కొన్ని కాలనీల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ప్రజలు దానితో ఇబ్బందులు పడుతున్నారని ఆయన తన ప్రచారంలో పేర్కొన్నారుమన వార్డులో ఉన్నటువంటి సమస్యలపై నాకు పూర్తి అవగాహన ఉంది. ముఖ్యంగా తాగునీటి సమస్యతో ప్రజలు పడుతున్న బాధలు నా దృష్టికి వచ్చాయి," అని అభ్యర్థి బీపేట్ రంజిత్ వ్యాఖ్యానించారు. ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన వార్డు ప్రజలకు హామీ ఇస్తున్నారు. దీంతో 11వ వార్డు ఎన్నికలు మరింత ఆసక్తికరంగా మారాయి. అనంతరం బీపేట్ రంజిత్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వార్డు ఎలక్షన్లో తనకు కేటాయించిన స్టూల్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించవలసిందిగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనాలు తెలుపుతున్నాను అని తెలిపారు.

## అర్ధరాత్రి గొడవ.. తెల్లారే శవం..! కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి అనుమానాస్పద మృతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్ డిసెంబర్ 08, రాయికోడ్ :**

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ (మం) శంశోద్దీన్పూర్ గ్రామంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి రాజు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పీపడ్పల్లి గ్రామ సర్పంచ్ గా రాజు పోటీ చేస్తున్నాయి. నిన్న రాత్రి మద్దతుదారులు, అభ్యర్థి రాజు మధ్య వాగ్వాదం జరిగినట్టు సమాచారం.. ఉదయం చెట్టుకు ఉరి వేసుకుని వేళాడుతూ కనిపించాడు రాజు.. దీంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఇది ముమ్మాటికీ హత్యే అని కుటుంబీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఓటర్లలో ఆత్మస్థైర్యం నింపేందుకు పోలీసు కవాతు : ఏసిపి శ్రీనివాస్ నాయుడు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :**

రాజపేట ఈనెల 11వ తేదీన జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సోమవారం రాజపేట మండల కేంద్రంలో పోలీసు బృందం, ప్రత్యేక ఫోర్సు బృందం కవాతు నిర్వహించారు. ఓటర్లలో ఆత్మస్థైర్యం నింపేందుకు నిజాయితీగా స్వచ్ఛందంగా నిర్భయంగా ఓటు వేయాలని యాదగిరిగుట్ట ఏసిపి శ్రీనివాస్ నాయుడు ఈ సందర్భంగా కోరారు.

ప్రధాన వీధుల గుండా పోలీసు కవాతు జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్, రాజపేట పోలీసు స్టేషన్ ఇన్చార్జి ఏ.ఎస్ఐ ప్రకాష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోయ మధు విస్తృత ప్రచారం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, రాజపేట :**

మండల కేంద్రమైన రాజపేటలో బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోయ మధు ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతుంది. గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 80% నిధులతో రాజపేట గ్రామాన్ని అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంచుతామని కోయ మధు అన్నారు. గ్రామానికి కావలసిన మౌలిక సదుపాయాలలో పారిశుద్ధ్యం రహదారుల నిర్మాణం సోలార్ విద్యుత్ లైట్ ఏర్పాట్లు చేస్తామని అన్నారు.

ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, కాసోజు సంపత్, లక్ష్మణ్, సాధనబోయిన శంకర్, పొన్న సంతోష్ పలువురు బిజెపి నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజల పాల్గొన్నారు.

## గ్రామ ప్రగతి చక్రానికి రథసారథిగా పనిచేస్తా

- సర్పంచ్ అభ్యర్థి బండి ప్రవీణ్ ఎంబీఏ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, రామారెడ్డి :**

మండల కేంద్రంలో రామారెడ్డి గ్రామంలో మున్నూరు కాపు అభ్యర్థికి ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అని సర్పంచ్ అభ్యర్థి బండి ప్రవీణ్ తరపున ప్రచారంలో భాగంగా మున్నూరు కాపు రాష్ట్ర ట్రస్టు హైదరాబాద్ మాజీ అధ్యక్షులు గంప చంద్రమోహన్ రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలకు అభ్యర్థి తరపున ప్రచారానికి రావడం జరిగింది. వారు మాట్లాడుతూ రామారెడ్డి

గ్రామానికి చెందిన వ్యక్తి సర్పంచ్ అభ్యర్థిగా బండి ప్రవీణ్ కు గ్రామ ప్రజలు ఒకసారి సర్పంచ్ గా అవకాశం ఇవ్వగలరని ప్రచారాన్ని నిర్వహించారు. రామారెడ్డి మొదటి సర్పంచిగా, రైతు బిడ్డకు ఒక్కసారి అవకాశం ఇవ్వగలరని ప్రాధేయపడ్డారు. విద్యావంతుడిగా గ్రామ సమస్యల పై అవగాహన ఉన్న నేతగా, అవకాశం ఇస్తే గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపు కొని మీకు సేవ చేసుకునే అవకాశం ఇస్తే రుణపడి ఉంటామని అన్నారు. సర్పంచ్ అభ్యర్థి గుర్తు లేడీస్ పర్సు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మునుర్కాపు ట్రస్ట్ మెంబర్స్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, కార్యదర్శులు అంజయ్య, ఉపాధ్యక్షులు తోట భూమయ్య, మండలాధ్యక్షులు కడెం శ్రీకాంత్, రామారెడ్డి మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు నర్సింలు, ప్రధాన కార్యదర్శి కుశల ప్రధాన కార్యదర్శి కుశనోళ్ల రమేష్, సంఘం ప్రతినిధులు లక్కాకుల గంగరాజు చంద్రమౌళి కడెం రాజు, కుల సంఘం పెద్దమనుషులు బండి ప్రవీణ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

# వేల్పూర్ మండల కేంద్రంలో పట్టపగలే దొంగల బీభత్సం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, వేల్పూర్ :**
వేల్పూర్ మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న మంగలి ఉమా సుదర్శన్ అనే వాళ్ళ ఇంట్లో పట్టపగలే దొంగలు బీభత్సం సృష్టించారు. సోమవారం మధ్యాహ్నం 12:00 ఒంటిగంట సమయంలో మంగలి ఉమా వారి ఇంటి పరివారందరూ కలిసి సంత మల్లన్న జాతరకు వెళ్లి మల్లేశ్వర స్వామికి నైవేద్యం సమర్పించడానికి వెళ్లిన సమయంలో ఇంట్లో ఎవరూ లేరని ఎవరు లేని సమయం చూసి దొంగలు పసిగట్టి మిట్ట మధ్యాహ్నం ఇంటికి వేసినఉన్న తాళం పగలగొట్టి ఇంట్లో దూరి బీరువాతాళలు పగలగొట్టి అందులో ఉన్న ఆభరణాలు సుమారు 8 తులాల బంగారం, కాళ్ల పట్టీలు చెవి కమ్మలు పరుసులోపెట్టిన సుమారు 5000 రూపాయలు దొంగిలించారని ఉమా తెలిపారు. అందులో ఆరు తులాల రవ్వల హారం, తులంపైనే చెవి కమ్మలు బుట్టలు, ఇతర తులం బంగారం మా ఆడ బిడ్డ కూతురు పెళ్లి కోసం నా కూతురు వాళ్ళ ఇంటి నుంచి మొత్తం నగలు తీసుకొని వచ్చి ఇంట్లో బీరువాలో పెట్టి ఇంటికి తాళం వేసి ఉదయం 9 గంటల సమయంలో సంత మల్లన్న గుట్ట జాతరకు వెళ్ళినామని అక్కడస్వామి వారికి నైవేద్యం సమర్పించే సమయంలో మా పక్కింటి వాళ్ళు మాకు ఫోన్ చేసి మీ ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని చెప్పడంతో కంగు తిన్నామని ఉమా వివరించారు. మేము వచ్చి చూస్తే సరికి ఇంట్లో ఉన్న పరుపులు, బట్టలు చిందర వందర చేసి బీరువా తాళాలు పగలగొట్టి దొంగలు నగదును దొంగలించారని ఉమా తెలిపారు. ప్రధాన రహదారి పక్కనే ఉన్న జనాల సందడి జనాలసవ్వడి రాకపోకలు రద్దీగా ఉండే రోడ్డు పక్కనే ఉన్న ఇంట్లో దొంగలు చొరబడి బీరువా పగలగొట్టి అందులో ఉన్న నగదు బంగారం ఐదు వేల రూపాయలను దొంగలించారని మంగలి ఉమా పోలీసులకు వివరించారు. మంగలి ఉమా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సంజీవ్ తెలిపారు.



# సుచితది గుండెపోటు కాదు.. ఆత్మహత్యనే.!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, సంగారెడ్డి ప్రతినిధి :**
కొండాపూర్ మండలం మల్కాపూర్ లో నివాసముంటున్న ప్రభుత్వ టీచర్ అయిన శ్రీనివాస్ తన భార్య సూచిత గుండెపోటుతో మృతి చెందిందనే మాట పూర్తిగా అవాస్తవమని తేలింది. ఇంట్లో ఉరి వేసుకోవడంతో ఆమె మృతి చెందినట్లు పోస్టుమార్టం రిపోర్టులో అసలు విషయం తేలింది. కొండాపూర్ సీఐ సుమన్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభుత్వ ఉపాధ్యాయుడైన శ్రీనివాస్ అతని భార్య సుచితలు గత కొంత కాలంగా ఆస్తి అమ్మకాలు, ఇతర విషయాల్లో తరచూ గొడవపడేవారు. అయితే ఆదివారం కూడా వీరిద్దరి మధ్య గొడవ తారాస్థాయికి చేరింది. దీంతో సుచిత ఇంట్లో ఉన్న బెడ్రూంలోకి వెళ్లి ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య



చేసుకుంది. ఇది గమనించిన భర్త శ్రీనివాస్ ఏమి చేయాలో తోచని స్థితిలో గుండెపోటు నాటకాన్ని ముందు పెట్టుకున్నాడు.
అందరికీ తన భార్య గుండెపోటుతోనే చనిపోయిందని నమ్మించాడు. అంత్యక్రియలు నిర్వహిస్తున్న సమయంలో సుచిత మెడ చుట్టూ మరకలు, ఇతర ఘాట్లు కనిపించడంతో వారి బంధువులకు అనుమానం రాగా వెంటనే పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు సోమవారం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు రిపోర్టులో తేలినట్లు వైద్యులు వెల్లడించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతామని సీఐ సుమన్ హైదరాబాద్ పల్స్ న్యూస్ తో మాట్లాడుతూ వివరించారు. కాగా వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

- ప్రజాస్వామ్యం నిలబెట్టే శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు
- ఓటు కేవలం హక్కు మాత్రమే కాదు.. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి
- 18 సం.. నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- ఎలాంటి ప్రలోభలకు లోను కాకుండా స్వేచ్ఛా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- జిల్లా వ్యాప్తంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి
- ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే సహించేది లేదు
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్ డిసెంబర్ 08, సంగారెడ్డి ప్రతినిధి :**
ఎన్నికల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో నిఘా కట్టుదిట్టం చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్



సోమవారం నాడు సదాశివపేట, కొండాపూర్ మండల పరిదిలో గల పలు సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. పోలింగ్ కేంద్రానికి నిర్దిష్ట దూరంలో మార్కింగ్ చేయించి, ప్రచారం, గుర్తులను ప్రదర్శించడం నివారించాలని అన్నారు. అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలను వినియోగించుకొని గుంపులను చెదరగొట్టాలని అన్నారు.
ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం, మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, విలేజ్ పోలీసు అధికారులు ఆయా గ్రామలపై నిఘా ఉంచి, ముందస్తు సమాచారాన్ని సేకరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.
ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టగలిగే శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ స్వేచ్ఛా ఓటు హక్కును వినియోగించి, ప్రజాస్వామ్యానికి బాటలు వేయాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భనలో ఎస్పీ వెంబడి సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, కొండాపూర్ – ఎంఆర్ఓ, ఇన్స్పెక్టర్స్ వెంకటేశ్, సుమన్ కుమార్ ఎస్ఐ సోమేశ్వరి ఉన్నారు.

## భర్త మహాశయులకు విజ్ఞప్తి నుంచిమరో పాట

టాలీవుడ్ యాక్టర్ రవితేజ ప్రస్తుతం కిశోర్ తిరుమల దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ చిత్రం భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే నయా టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, ఖిలాడి ఫేం డింపుల్ హయతి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ సాంగ్ విడుదల చేయగా మ్యూజిక్ లవర్స్ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా సెకండ్ సింగిల్ అద్దం ముందు అప్‌డేట్ అందించారు. రవితేజ, డింపుల్ హయతి కాంబోలో రానున్న ఈ సాంగ్ ప్రోమోను డిసెంబర్ 10న సాయంత్రం 6:03 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. రవితేజ, డింపుల్ హయతి సూపర్ కూల్ ట్రాక్‌తో సాంగ్ విజువల్స్ ఉండబోతున్నట్టు తాజా లుక్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2026 సంక్రాంతి కానుకగా విడుదల కానుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ పక్కా ఫ్యామిలీ టచ్‌తో రవితేజ సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ హింట్ ఇచ్చేస్తుంది. టైటిల్ గ్లింప్స్‌లో భక్త మహాశయులకు విజ్ఞప్తి.. ఇవాళ 10 : 30 నిమిషాలకు స్వామి వారి కళ్యాణం. అనంతరం ప్రసాద వితరణ జరుగుతుందంటూ.. పంతులు వాయిస్ ఓవర్‌తో సాగే మాటలతో షురూ అయింది గ్లింప్స్. అనంతరం ఈ అనౌన్స్‌మెంట్ మనలో చాలా మంది చాలా సార్లు వినుంటాం. ఇప్పుడు నాకిది ఎందుకు గుర్తొచ్చిందంటే నా జీవితంలో ఉన్న ఇద్దరు ఆడవాళ్లు నన్ను రెండు ప్రశ్నలు అడిగారు. సమాధానం కోసం చాలా ఆలోచించాను. గూగుల్, ఏఐ, జెమినీ, చాట్ జీపీటీ ఇలా అన్నింటిని అడిగాను. వాటికి పెళ్లి కాకపోవడం వల్ల నన్ను ఇంకా అయోమయానికి గురిచేశాయి అంటూ రవితేజ వాయిస్ ఓవర్‌తో సాగుతున్న వీడియో సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.

## నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో అఖిల్ స్కూల్ విద్యార్థినీకి ప్రథమ స్థానం


- అమోఘను అభినందించిన స్కూల్ చైర్మన్ ఇనకోటి గంగాధర్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, కాకినాడ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08 :**
అనపర్తిలో జరిగిన రాష్ట్ర స్థాయి నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రత్తిపాడు మండలం అఖిల్ టాలెంట్ స్కూల్లో 5వ తరగతి చదువుతున్న రాజాల అమోఘ ప్రత్తిపాడు కాన్స్టెన్సీ సీనియర్ జర్నలిస్ట్ రాజాల రాజ్ కుమార్ కుమార్తె ప్రతిభ కనబరిచి గోల్డ్ పతకం సాధించిందని అఖిల్ విద్యాసంస్థల చైర్మన్ ఇనకోటి గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే ప్రస్తుత పరిస్థితుల్లో అమ్మాయిలు విద్యతో పాటు ఆత్మ రక్షణగా కరాటేను తప్పకుండా నేర్చికోవాలన్నారు. ఈ సందర్భంగా రాజాల అమోఘ ను అఖిల్ స్కూల్ కరెస్పాండెంట్ ఇనకోటి సునీత, ఇంచార్జి నాగశ్రీ, కరాటే మాస్టర్ బుజ్జితో పాటు పలువురు అభినందించారు.

## గిద్ద గ్రామంలో విషాదం, వృద్ధుడు ఉరి వేసుకుని ఆత్మహత్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, రామారెడ్డి :**



కామారెడ్డి జిల్లా, రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన శగ మల్లయ్య (60) అనే వృద్ధుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. గ్రామ పరిధిలోని ఓ చెట్టుకు ఉరి వేసుకుని మల్లయ్య చనిపోయినట్లు స్థానికులు గుర్తించారు. మృతుడి భార్య రాజవ్వ ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై పి. రాజశేఖర్ తెలిపారు. మల్లయ్య ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేను నాయకున్ని కాదు......ప్రజా సేవకున్ని

- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి డా. చింతల రవీందర్

**హైదరాబాద్ పల్స్ న్యూస్,డిసెంబర్ 08, రాజపేట :**



కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి డాక్టర్ చింతల రవీందర్ మండల కేంద్రమైన రాజపేటలో విలేకరులతో మాట్లాడుతూ రాజపేట అభివృద్ధికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. రాజపేట మండలంలోని పిల్లలకు ప్రభుత్వ జూనియర్ కాలేజీ లేక ఇబ్బందులు పడుతున్నారని, జూనియర్ కాలేజ్ మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ నిర్మాణం నూతన ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కృషి చేస్తానని, పెన్షన్ లేని వారికి పెన్షన్లు మంజూరు చేయించడం, తాగునీరు మౌలిక సదుపాయాలైన సిసి రోడ్ల నిర్మాణం వీధిలైట్లు ఏర్పాటు చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపడతానని తెలిపారు. చింతల రవీందర్ కు రోజురోజుకు ప్రజల మద్దతు పెరగడంతో ఆయన వర్గీయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తన బ్యాటు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని రాజపేట ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నమిలె మహేందర్ గౌడ్, నమిలే కేదారి, గౌటే లక్ష్మణ్, అంకతి బాలయ్య, ఆడేపు శ్రీశైలం, బిర్రు లవన్, తాళ్లపల్లి ప్రవీణ్, రాము, గళ్ళ శ్రీను, పొట్టబతిని నరహరి, వెంకటేశం, మేకల శివప్రసాద్, గోలకొండ బిక్షపతి, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు అనుమానాస్పద మృతి: కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, రామారెడ్డి :**



కామారెడ్డి జిల్లా, రామారెడ్డి మండలం గిద్ద గ్రామానికి చెందిన రజనీకాంత్ (22) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. తండ్రి మహేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం రాత్రి 11:30 గంటల సమయంలో రజనీకాంత్ ఎల్లమ్మ గుడి వద్ద తన బైక్‌పై వెళ్తూ ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. అనంతరం ఇంటికి వెళ్లి పడుకున్నాడు. సోమవారం ఉదయం తండ్రి మహేందర్ తన కొడుకును లేపడానికి ప్రయత్నించగా ఎటువంటి స్పందన లేదు. వెంటనే దగ్గరలోని ఆర్ఎంపీ డాక్టర్‌ను పిలిచి చూపించగా, అప్పటికే రజనీకాంత్ మృతి చెందినట్లు నిర్ధారించారు.కొడుకు మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తండ్రి మహేందర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామానికి చేరుకున్న స్థానిక ఎస్సై పి. రాజశేఖర్, మృతదేహాన్ని పరిశీలించి, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం కారణంగానే మృతి చెందాడా లేక ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే మృతికి గల ఖచ్చితమైన కారణాలు తెలుస్తాయని ఎస్సై పి. రాజశేఖర్ తెలిపారు.

# హనుమంతుని గెలుపు... అభివృద్ధికి మలుపు

- ఉంగరం గుర్తుకు ఓటు వేయండి అత్యధిక మెజారిటీతో గెలిపించండి
- సర్పంచ్ అభ్యర్థి కారం హనుమంతరావు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**

భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన కారం హనుమంతరావు అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకొని సారపాక గ్రామ ప్రజల ప్రోత్సాహక మన్ననలతో ఎన్నికల్లో ఒక కొత్త చరిత్రను సృష్టించేందుకు చాప కింద నీరులా ఓటర్లను తన వైపుకు తిప్పుకుంటూ ప్రచారంలో రామబాణంలా దూసుకునిపోతూ ప్రత్యర్థుల ఊహకందని మలుపులతో, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ముందుకు వచ్చి, వారికి కావలసిన మౌలిక వసతుల సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యముతో గ్రామాభివృద్ధికై నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని, రాబోయే రోజుల్లో రోడ్లు, డ్రైనేజీలు, ఇంటి నంబరు ఇంటి పన్నులు, ఈ ఎస్ హాస్పిటల్, క్రీడా మైదానం, స్మశాన వాటిక, గ్రంథాలయం, అంతర్గత డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టడానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు గ్రామాభివృద్ధి కై తమ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి అఖండ గెలిపించాలని కోరారు. సారపాక గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన హనుమంతరావు గెలుపుకు కృషి చేస్తున్న తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకురాలు తాత మాధవి లత మాట్లాడుతూ యువకుడు స్థానికుడు స్థానిక సమస్యల పట్ల చక్కటి అవగాహన కలిగిన వ్యక్తి కారం హనుమంతరావు అని, అదేవిధంగా ప్రజలలో ఎంతో నమ్మకం ఆధరాభిమానం ఉన్న వ్యక్తి అని ఎన్ని పార్టీల కూటములు ఒకటైన విజయాన్ని సొంతం చేసుకోబోయేది కారం హనుమంతు రావేనని ప్రజలందరూ సారపాక గ్రామాభివృద్ధికి సహకరించి ఉంగరం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి కారం హనుమంతరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మరియు జనసేన పార్టీల ముఖ్య నాయకులు హనుమంతరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రజలందరూ ఉంగరం గుర్తుపై ఓటు వేయాలని కోరారు.

# కృష్ణవేణి గెలిచి తీరుతుంది వార్ వన్ సైడే అంటున్న ప్రజలు

- తాళ్ల గొమ్మూరు సర్పంచ్ అభ్యర్థి గుమ్మడి కృష్ణవేణి ఎన్నికల ప్రచారం
- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం తాళ్ల గొమ్మూరు గ్రామ పంచాయతీ లో ఈ నెల 11న జరగబోయే పంచాయతీ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుమ్మడి కృష్ణవేణి ఎన్నికల ప్రచారంలో పాల్గొని పంచాయతీ విధుల్లో ర్యాలీగా వెళ్లి సర్పంచ్ అభ్యర్థి గుమ్మడి కృష్ణవేణి వార్డు మెంబర్లతో పాటు ఓటు అడగటం జరిగింది, పంచాయతీ ప్రజలందరు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుమ్మడి కృష్ణవేణి ఉంగరం గుర్తు కి ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరినారు, ఈ సందర్భంగా అభ్యర్థి కృష్ణవేణి మాట్లాడుతూ ప్రచారంలో ప్రజలు వారి సమస్యలు తెలియజేస్తున్నారని నువ్వే కావాలి నువ్వే రావాలి అంటూ ప్రతి ఒక్కరూ కోరుతున్నారని గెలుపు నీదే అంటూ గ్రామపంచాయతీ ప్రజలు గడపగడపకు వెళ్లడంతో వారు తెలియజేస్తున్నారు. వారు వన్ సైడే అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, సర్పంచ్ అభ్యర్థి, వార్డు మెంబర్లు, మాజీ ప్రజ ప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీజేపీ సోషల్ మీడియా ఇంఛార్జ్ సుమిరన్ కొమర్రాజు అరెస్ట్





**హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08, వెబ్ డెస్క్:**

తెలంగాణ బీజేపీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ సుమిరన్ కొమర్రాజు అరెస్ట్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు పెట్టగా కేసు నమోదైంది.

దీంతో నేడు మధ్యాహ్నం బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి సోషల్ మీడియా పోస్టులపై పోలీసులు ఆరా తీశారు. సోషల్ మీడియా ఇన్ ఛార్జ్ సుమిరన్ కొమర్రాజుతో పాటు సోషల్ మీడియా హ్యాండిల్ చేసే అజయ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

ఇదిలా ఉంటే ఇటీవల ఓ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో నేతల తీరు గురించి చెబుతూ రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లను ఉదాహరణగా తీసుకున్నారు. దీంతో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందూ దేవుళ్లను అవమానించేలా ఉన్నాయని ప్రచారం మొదలైంది.

ఈ క్రమంలో బీజేపీ సోషల్ మీడియాలో వరుస పోస్టులు చేసింది. మరోవైపు బీజేపీ నేతలు సైతం సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై విమర్శలు కురిపించారు. రేవంత్ క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు.

# బిస్కెట్లను తినడం మంచిదేనా..? వాటిని తినవచ్చా..? వాటిని తింటే లాభమా, నష్టమా..?



ప్రయాణాలలో ఉన్నప్పుడు, ఖాళీగా ఉన్న సమయంలో లేదా సినిమాలు, స్పోర్ట్స్ చూసి ఎంజాయ్ చేసే టైములో చాలా మంది తినే స్నాక్స్‌లో బిస్కెట్లు కూడా ఒకటి. ఇవి మనకు అనేక రకాల రూపాల్లో అందుబాటులోఉన్నాయి. కుకీస్, క్రీమ్, సాల్ట్ ఇలా వివిధ వెరైటీల్లో మనకు బిస్కెట్లు లభిస్తున్నాయి. అయితే బిస్కెట్లను తినడం ఆరోగ్యానికి మంచిదేనా..? అసలు మనం వాటిని తినవచ్చా..? బిస్కెట్లను తినడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయి, ఎలాంటి నష్టాలు ఉంటాయి..? అన్న సందేహాలు చాలా మందికి తరచూ వస్తుంటాయి. అయితే ఇందుకు వైద్య నిపుణులు సమాధానాలు చెబుతున్నారు.

### మైదా పిండి, చక్కెర..

బిస్కెట్లను సాధారణంగా మైదా పిండి, చక్కెర, ఇతర పదార్థాలతో తయారు చేస్తారు. అవి ఎక్కువ రోజుల పాటు నిల్వ ఉండేందుకు ప్రిజర్వేటివ్స్‌ను కూడా కలుపుతారు. కనుక బిస్కెట్లను నిర్మొహమాటంగా మనకు హాని చేసే పదార్థాలుగా చెప్పవచ్చు. వాటి తయారీలో వాడే మైదా పిండి మనకు ఎంతో హాని కలిగిస్తుంది. అసలు మనకు వస్తున్న సమస్త రోగాలకు మూల కారణం మైదా పిండే అని వైద్యులు చెబుతున్నారు. మైదా పిండిని అసలు వాడకూడదని కూడా వారు హెచ్చరిస్తున్నారు. కనుక మైదా పిండితో తయారయ్యే బిస్కెట్లను అసలు తినకూడదు. అలాగే వాటి తయారీకి చక్కెర ఉపయోగిస్తారు. ఇది కూడా మన ఆరోగ్యానికి మంచిది కాదు. కొన్ని బిస్కెట్లను తింటేనే అధిక మొత్తంలో చక్కెర మన శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఇది షుగర్ లెవల్స్‌ను పెంచడంతోపాటు శరీరంలో కొవ్వు పేరుకుపోయేలా చేస్తుంది. దీంతో అధికంగా బరువు పెరుగుతారు. దీని వల్ల టైప్ 2 డయాబెటిస్, హైబీపీ, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కనుక ఎలా చూసినా కూడా బిస్కెట్లు మన ఆరోగ్యానికి హాని చేస్తాయి తప్ప అసలు మేలు కలిగించవు. ఈ క్రమంలో వాటితో నష్టాలే ఉంటాయి కానీ లాభాలు ఉండవని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### చిరు ధాన్యాలతోనూ..

అయితే ప్రస్తుతం ఆరోగ్యం దృష్ట్యా కొన్ని కంపెనీలు బిస్కెట్లను చిరు ధాన్యాలతో చక్కెర లేకుండా తయారు చేస్తున్నాయి. అలాంటి బిస్కెట్లను తినడం కొంత వరకు ఆరోగ్యానికి మంచిదే అని చెప్పవచ్చు. కానీ వాటిల్లోనూ కొందరు మైదా పిండి, చక్కెరను కలుపుతున్నారు. అవి రెండూ ఉంటే గనక మల్టీ గ్రెయిన్ బిస్కెట్లను తిన్నప్పటికీ వేస్ట్. మనకు అలాంటి వాటితోనూ ముప్పు కలుగుతుంది. కనుక బిస్కెట్లను కొనే ముందు అవి వేటితో తయారవుతున్నాయి అనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి. మైదా పిండి, చక్కెర లేని బిస్కెట్లను తింటే మంచిది. అయితే అలాంటి బిస్కెట్లను అయినా సరే మరీ అతిగా తినకూడదు. మోతాదులో లేదా ఎప్పుడో ఒకసారి తినవచ్చు.

ఇక పిల్లలకు అయితే బిస్కెట్లను ఎట్టి పరిస్థితిలోనూ బిస్కెట్లను పెట్టకూడదు. ఇవి వారిని మరింత చిరు తిండి తినేలా చేస్తాయి. దీంతో బరువు పెరుగుతారు. అలాగే భోజనం సరిగ్గా చేయరు. పండ్లను కూడా తినలేరు. కనుక పిల్లలకు అసలు బిస్కెట్లను ఇవ్వకూడదు.

# అధిక బరువును తగ్గించుకోవాలంటే అన్నం తినడం పూర్తిగా మానేయాలా..?



అధిక బరువు సమస్య ప్రస్తుతం చాలా మందిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. అధికంగా ఉన్న బరువు కారణంగా అనేక మంది తీవ్ర అవస్థలు పడుతున్నారు. బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. వేళకు భోజనం చేయకపోవడం, రాత్రి పూట ఆలస్యంగా భోజనం చేయడం, ఆలస్యంగా నిద్రించడం, బయటి ఫుడ్ లేదా జంక్ ఫుడ్‌ను అధికంగా తినడం, మద్యం అధికంగా సేవించడం వంటి అనేక కారణాల వల్ల చాలా మంది అధికంగా బరువు పెరుగుతున్నారు. అయితే బరువు తగ్గేందుకు చాలా మంది అనేక రకాల డైట్‌లను పాటిస్తుంటారు. ఈ క్రమంలోనే అన్నం తినడం కూడా పూర్తిగా మానేస్తారు. లేదంటే బరువు తగ్గమేమోనని ఆందోళన చెందుతారు. అన్నంకు బదులుగా చపాతీలు, ఇతర ఆహారాలను తినేందుకు ప్రయత్నిస్తారు. అయితే అధిక బరువు తగ్గాలంటే కచ్చితంగా అన్నం తినడం మానేయాలా..? అన్నం తింటూ కూడా బరువును తగ్గించుకోలేమా..? అంటే ఇందుకు పోషకాహార నిపుణులు సమాధానాలు చెబుతున్నారు.

### పిండి పదార్థాలు మనకు రోజూ అవసరమే.. కానీ..

అధిక బరువును తగ్గించుకోవాలంటే డైట్ పాటించాలి. కానీ అన్నం తినడం పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. అన్నం తింటూ కూడా బరువును తగ్గించుకోవచ్చు.. అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలనే నెపంతో కొందరు అన్నం తినడం పూర్తిగా మానేస్తారు. కానీ అలా చేయాల్సిన పనిలేదని అంటున్నారు. అన్నాన్ని రోజూ కొద్ది కొద్దిగా తినవచ్చని సూచిస్తున్నారు. అన్నం అంటే పూర్తిగా పాలిష్ చేయబడిన బియ్యంతో వండేది. ఇందులో పిండి పదార్థాలు అధికంగా ఉంటాయి. అవి మన శరీరంలో అధికంగా చేరితే కొవ్వు కింద మారుతాయి. దీంతో బరువు పెరుగుతారు. అయితే ఇలా జరిగే మాట వాస్తవమే. కానీ అంత మాత్రాన అన్నం తినడాన్ని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. రోజూ మనకు పిండి పదార్థాలు కూడా అవసరం అవుతాయి. కనుక మనకు కావల్సినంత మోతాదులో అన్నాన్ని కూడా తినాల్సి ఉంటుంది.

### ఒక కప్పు అన్నం తింటే..

సాధారణంగా చాలా మందికి రోజూ 70 నుంచి 100 గ్రాముల మేర పిండి పదార్థాలు అవసరం అవుతుంటాయి. కనుక అన్నాన్ని పూర్తిగా మానేయాల్సిన పనిలేదు. అయితే ఈ పిండి పదార్థాలు లభించాలంటే అన్నాన్ని ఒక్కసారి ఒక కప్పు మోతాదులో మాత్రమే తినాలి. అంతకు మించి తినకూడదు. ఒక కప్పు అన్నం తింటే సుమారుగా 40 గ్రాముల పిండి పదార్థాలు లభిస్తాయి. కనుక పూటకు ఒక కప్పు అన్నం అయితే మధ్యాహ్నం, రాత్రి రెండు పూటలూ కలిపి మొత్తం రెండు కప్పుల అన్నం తినవచ్చు. దీంతో 80 గ్రాముల పిండి పదార్థాలు లభిస్తాయి. ఇవి మనకు రోజుకు సరిపోతాయి. ఇలా అన్నాన్ని తినాల్సి ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గడం కూడా తేలికవుతుంది.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editors Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.

# ఇండిగో సంక్షోభం వెనక కుట్ర కోణం ఉందా ?

హైదరాబాద్,డిసెంబర్8 హైదరాబాద్ పల్స్

ఇండిగో విమానయాన సంక్షోభం మనకు ఓ గుణపాఠం కావాలి. దేశీయ విమానయాన రంగాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలి. అలాగే 140కోట్లమంది ఉన్న మనదేశంలో రవాణారంగం అంతగా అభివృద్ధి చెందలేదు. విమానయానరంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కోవడానికి ప్రభుత్వ విధానాలు. ఇంధన ధరలే కారణం. ఎంతోమందికి ఉపాధి కల్పించే ఈ రంగం పట్ల గత దశాబ్దాలంగా పెద్దగా విస్తరణ ప్రయత్నాలు సాగడం లేదు. ప్రైవేట్ విమానరంగాలను ఇప్పటి నుంచయినా ప్రోత్సహించాల్సి ఉంది. ఎంతగా అంటే చౌకవిమానాలు అందుబాటులోకి వచ్చేందగా చూడాలి. ఇకపోతే ఇండిగో సంక్షోభం వెనక ఏదైనా కుట్ర దాగివుందా అన్న కోణంలో దర్యాప్తు చేయాలి. ఎందుకంటే దేశీయంగా విమానయాన సంస్థలు తక్కువగా ఉన్న సమయంలో ఇండిగో ఎందుకిలా చేసిందన్న అనుమానాలు వస్తున్నాయి. కింగ్‌ఫిషర్ తదితర సంస్థలు మూతపడ్డ తరవాత పైలెట్లు, విమానరంగ సిబ్బంది అనేకమంది ఉద్యోగాల కోసం చూస్తున్నారు. ఉద్యోగుల కొరత లేదు. అలాగే ప్రయాణికుల కొరత లేదు. అయితే ఇండిగో మోనోపలీ కొనసాగుతున్నా..ఎందుకు సంక్షోభంలోకి నెట్టిందన్న అనుమానాలు వస్తున్నాయి. విమానాలకు బాంబు బెదరింపులు, ఇండిగో సంక్షోభం వంటివన్నీ వరుసగా సాగుతున్న తీరు అనుమానాలను బలపడేలా చేస్తున్నాయి. దీనివెనక ఏదైనా విదేశీ హస్తం ఉందా అన్నది కూడా చూడాలి. వరుస ఘటనలు అనుమానాలు కలిగిస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ తరవాత ఘటనలు చూస్తుంటే అనేక అనుమానాలు వస్తున్నాయి. దీనిపై కేంద్రం ఈ కోణంలో దర్యాప్తును చేపట్టాలి. అలాగే తక్షణం సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. పెద్ద ఎత్తున ఈ రంగంలో శిక్షణ సంస్థలను ప్రారంభించి పదుల సంఖలో విమానయాన సంస్థలను ప్రోత్సహించాలి. దేశీయంగా విమాన రంగాన్ని బలోపేతం చేయాలి. లేకుంటే ఇప్పుడునట్లుగానే సాగితే ఇంతకుమించి రేపు సంక్షోభం రావచ్చు. ప్రజలు ఇప్పుడు విమాన ప్రయాణపై పెద్ద ఎత్తున ఆధారపడు తున్నారు. దేశంలో ప్రయాణానికి, విదేవాలకు వెళ్లడానికి పెద్ద ఎత్తున విమానాలపై ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో ఒక్క ఇండిగో సంక్షోభంతోనే ఎంతమంది వెతలు పడ్డారో చూస్తున్నాం. ఎయిర్ ఇండియా టాటాల చేతికి వెళ్లినా పూర్తిస్తాయిలో తన ఆధిపత్యం కొనసాగించడం లేదు. యూరప్ దేశాలతో పోల్చుకుంటే మనదేశంలో విమానాశ్రయాలు, విమానాల సంఖ్య చాలా తక్కువ. బుల్లెట్, ట్రైన్లు, వందేభారత్‌లు ఎన్ని వచ్చినా మన జనాభాకు పెద్ద ఎత్తున విమానాలు రావాల్సిందే. దీశీయంగా విమానాల రాకపోకలకు చాలా డిమాండ్




ఉంది. అలాగే విమానాశ్రయాల విస్తరణ కూడా జరగాల్సి ఉంది. హైదరాబాదం శంషాబాద్ విమనాశ్రయం తీసుకుంటే ఎప్పుడూ కిటకిటలాడుతోంది. బేగంపేట విమానాశ్రయాన్ని కూడా తిరిగి సామాన్య విమానాలకు అందుబాటు లోకి తీసుకుని రావాలి. శంషాబాద్‌పై ఒత్తిడి తగ్గించాలంటే లోకల్ విమానాలకు అనగుణంగా బేగంపేటను పునరుద్దరించాల్సి ఉంది. గత కొద్దిరోజుల నుంచి దేశ విమాన ప్రయాణీకులను ఇండిగో సంక్షోభం కలవర పెడుతోంది. నిత్యం వందల సంఖ్యలో ఇండిగో విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు అన్ని విమాన సంస్థలు టికెట్ ధరల్ని భారీగా పెంచేస్తున్నాయి. టికెట్ ధరలు ప్రయాణీకుల పాలిట శాపంగా మారిపోయాయి. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లడానికి ఏకంగా 40 వేల రూపాలయు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఇండిగో సంక్షోభంపై విచారణ జరపటానికి భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్రం ప్రస్తుతం సంక్షోభ నివరణకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఇపస్పుడ విచారణ అవసరం లేదని తెలిపింది. ఇండిగో సంక్షోభంపై

కేంద్రం సరైన దిశలోనే చర్యలు చేపడుతోందని తెలిపింది. ప్రస్తుతం తాము ఎలాంటి చర్యలు తీసుకోదల చుకోలేదని స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తీవ్రమైన సమస్యే కానీ కేంద్రం చర్యలు సరైన దిశలోనే ఉన్నాయని అంది. అయితే ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా ఏకంగా 650 ఇండిగో విమాన సర్వీసులు రద్దయ్యాయి. అందులో శంషాబాద్ నుంచి 115 సర్వీసులు, బెంగళూరు నుంచి 150, ఢిల్లీ నుంచి 108 సర్వీసులు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఇండిగో ఓ కీలక ప్రకటన చేసింది. బుధవారం నాటికి దాదాపు అన్ని సర్వీసులను పునరుద్ధ రిస్తామని ప్రకటించింది. రద్దయిన ఇండిగో విమాన సర్వీసులకు సంబంధించిన రీఫండ్‌ను ఎప్పటికప్పుడు సంస్థ చెల్లిస్తోంది. ఆదివారం ఉదయానికల్లా 610 కోట్ల రూపాయలు రీఫండ్ చేసినట్లు ఇండిగో సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తున్నది. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమని లెఫ్ట్ నేతలు విమర్శిస్తున్నారు. కేంద్రం 2 ఏళ్ల క్రితమే పైలట్‌లు ఎలా ఉండాలో నిబంధనలు జారీచేసింది. అయితే ఇండిగో వాటిని అమలు చేయడంలేదు. అయినా ఇండిగో తగిన రీతిలో స్పందించక పోవడం వెనుక ఈ విమానయాన సంస్థ ఎవరితో అయినా కుమ్మక్కయిందా అన్న అనుమానాలు ఉన్నాయి. ఇదే అదునుగా మరో ఎయిర్‌లైన్స్ టాటా ఎయిర్ ఇండియా ప్రస్తుతం రూ.10వేలున్న టికెట్‌ను రూ.లక్ష చేసి వ్యాపారం చేసుకోవడం చూస్తే ప్రైవేట్ ఆధిపత్యం ఎంత ప్రమాదమో స్పష్టమౌతుఏందన్నారు. అందువల్ల దీనిని కేంద్రం సవాల్‌గా తీసుకోవాలి. మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించాలి. అలాగే ఆయా సంస్థలకు రాయితీలు ప్రకటించాలి. విమాన ఇంధన ధరలను తగ్గించాలి. ఇలా చేయడం వల్ల ప్రజలకు ఉపయోగ పడడమే గాకుండా పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్య తీరగలదు. లేకుంటే మరిన్న సంక్షోభాలను చవిచూడాల్సి ఉంటుంది. అవికూడా తట్టుకోలేనంతగా ఉండవచ్చు. ప్రభుత్వరంగం కూడా బలోపేతం కావాలి. లేకుంటే ప్రైవేట్ సంస్థలు కుమ్మక్కు అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు.

# సొంతగూటికి చేరుకున్న బీఆర్ఎస్ నాయకులు





### గుమ్మడిదల మండల ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో చేరికలు

గుమ్మడిదల, హైదరాబాద్ పల్స్ న్యూస్, డిసెంబర్ 08 :పటాన్‌చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదాల మండల కాంగ్రెస్ నాయకులు గుమ్మడిదాల మాజీ ఎంఎంపీ విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్, మాజీ ఎంపిపీ హుస్సేన్, బాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోవర్ధన్ రెడ్డి ,గుమ్మడిదల మండల ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో ఈ చేరికలు నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... గుమ్మడిదాల మండల అభివృద్ధిలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని, కీలక నాయకులు పార్టీపై నమ్మకం ఉంచి చేరిక కావడం బీఆర్ఎస్ బలోపేతానికి దారితీస్తుం దని పేర్కొన్నారు. ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.... గుమ్మడిదాల ప్రాంత అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలు ప్రజలకు మరింత చేరువ అయ్యాయని, భవిష్యత్తులో ప్రాంత అభివృద్ధికి కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మేట్టు కుమార్ యాదవ్, పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తోంట అంజయ్య మరియు ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం

### దేశవ్యాప్తంగా వందలాది విమానాల రద్దు

### విమానాశ్రయాల్లో ప్రయాణికుల పడిగాపులు

న్యూఢిల్లీ,డిసెంబర్8 దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కొనసాగుతోంది. వరుసగా ఏడో రోజు సోమవారం కూడా దేశవ్యాప్తంగా వందలాది విమానాలు రద్దయ్యాయి. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా, జైపూర్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో విమానాలు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ పోర్టుల్లో పడిగాపులు పడుతున్నారు. సోమవారం ఉదయం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్టులో మొత్తం 134 విమానాలు రద్దయ్యాయి. అందులో 75 డిపార్చర్స్ కాగా, 59 అరైవల్స్ ఉన్నాయి. బెంగళూరులోని కంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో 127 (65 అరైవల్స్, 62 డిపార్చర్స్), హైదరాబాద్‌లో 77 (38 అరైవల్స్, 39 డిపార్చర్స్), చెన్నైలో 71, అహ్మదాబాద్‌లో 20, వైజాగ్‌లో ఏడు, ముంబై, కోల్‌కతా, శ్రీనగర్‌లోనూ పదుల సంఖ్యలో విమానాలు రద్దయ్యాయి. మొత్తంగా సోమవారం ఉదయం 9:30 గంటల సమయానికి దేశ వ్యాప్తంగా 360 ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. ఆదివారం ఏకంగా 650 విమానాలు రద్దు చేయగా, మొత్తం 2,300 విమానాలకు 1,650 నడిపినట్టు ఆ ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. డిసెంబర్ 10వ తేదీ నాటికి రాకపోకలను స్థిరీకరిస్తామని పేర్కొంది. విమానాల రాకపోకలను సాధారణ స్థితికి తేవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని తెలిపింది. మరోవైపు రోజూ వందలాది విమానాల రద్దు, ఆలస్యంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. వేలాది మంది ఎయిర్‌పోర్టుల్లో పడిగాపులు కాయడం కన్పించింది. తమ విమానాలు ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియక నిస్సహాయంగా ఎదురుచూస్తున్నారు. తాము వివరాలు అడిగినా ఇండిగో సిబ్బంది పూర్తి సమాచారం అందజేయడం లేదని, వారి స్పందన చూసి విసిగివేసారిపోయామని పలువురు ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు.

దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కారణంగా ప్రయాణికులు నానాయాతన పడుతున్నారు. వరుసగా ఏడో రోజూ విమానాల రద్దయ్యాయి. సోమవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 112 సర్వీసులను ఇండిగో రద్దు చేసింది. ఇందులో హైదరాబాద్‌కు రావాల్సిన 58 సర్వీసులు ఉండగా, ఇక్కడి నుంచి వెళ్లాల్సిన 54 విమానాలు ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. విమానాల రద్దుతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు విశాఖపట్నం నుంచి 7 విమానాలను ఇండిగో రద్దు చేసింది. వీటిలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీకి వెళ్లాల్సిన విమానాలు ఉన్నాయి. అదేవిధంగా అహ్మదాబాద్ నుంచి రాకపోకలు సాగించే 18 విమానాలు రద్దయ్యాయి. కాగా, ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు అడ్వైజరీ జారీ జారీచేసింది. సోమవారం కూడా ఇండిగో విమానాలు ఆలస్యంగా నడిచే అవకాశం ఉందని తెలిపింది. ఎయిర్‌పోర్టుకు వచ్చే ముందు స్టేటస్ చెక్ చేసుకోవాలని సూచించింది. అయితే ఢిల్లీ విమానాశ్రయంలో ఇప్పటివరకు మొత్తం 134 విమానాలను ఇండిగో రద్దు చేసింది. ఇందులో రావాల్సినవి 59 ఉండగా, వెళ్లాల్సినవి 75 ఉన్నాయి.

## ఇండిగో సంక్షోభంతో సంస్థ షేర్లు పతనం

### 7శాతం నష్టపోయిన సంస్థ షేర్లు

న్యూఢిల్లీ,డిసెంబర్8 దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కొనసాగు తోంది. వరుసగా ఏడోరోజైన సోమవారం కూడా ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, ముంబై సహా దేశ వ్యాప్తంగా 400కిపైగా విమానాలు రద్దయ్యాయి. దీంతో వేలాది మంది ప్రయాణికులకు అవస్థలు తప్పలేదు. ఇక ఈ సంక్షోభం వేళ ఇండిగో షేర్లు భారీగా పడిపోయాయి. ఇండిగో మాతృసంస్థ అయిన ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేర్ ధర సోమవారం భారీగా పడిపోయింది. సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలో ఏకంగా 7 శాతం పతనమైంది. ఆ తర్వాత కొద్దిగా కోలుకొంది. ఉదయం 10 గంటల సమయంలో షేర్లు రూ.5,160 వద్ద, 3.92 శాతం (రూ.210.50) నష్టంతో ట్రేడవుతున్నాయి. ఇక గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో ఈ షేర్ల విలువ 9 శాతానికి పైగా విలువ కోల్పోయిన విషయం తెలిసిందే.రోజుకు సుమారు 2,300 విమానాలు ఇండిగో ఎయిర్‌లైన్స్ నడుపుతున్నది. దీంతో దేశీయ విమానయాన మార్కెట్‌లో దాదాపు 65 శాతం ఆ సంస్థ ఆధీనంలో ఉన్నది. ఈ నేపథ్యంలో విమాన ప్రయాణికులు ఇండిగోపైనే ఎక్కువగా ఆధారపడ్డారు. అయితే ప్రభుత్వ మార్గదర్శకాల నేపథ్యంలో పైలట్ల కొరత ఎదురైంది. దీంతో డిసెంబర్ 2 నుంచి రోజుకు వేల సంఖ్యలో విమాన సర్వీసులను ఇండిగో రద్దు చేసింది. ఈ నేపథ్యంలో లక్షలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ దర్యాప్తునకు ఆదేశించింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలతో ఇండిగో ఎయిర్‌లైన్స్ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. విమాన సర్వీసుల పునరుద్ధరణను వేగవంతం చేసింది. శనివారం 1,500, ఆదివారం 1,650 విమానాలు నడిపింది.

138 గమ్యస్థానాలలో 135కి కనెక్టివిటీని పునరుద్ధరించింది. అలాగే ప్రయాణికులకు రూ.610 కోట్ల భారీ మొత్తాన్ని తిరిగి చెల్లించింది. ప్రభావిత ప్రయాణికులకు సుమారు 3,000 సామగ్రిని ఇండిగో తిరిగి ఇచ్చినట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. కొన్ని రోజులుగా ఇండిగో సంస్థ నడిపే విమానాలు రద్దు కావడం దేశవ్యాప్తంగా తీవ్ర గందరగోళానికి కారణమవుతోంది. గత కొన్ని రోజుల్లో ఇండిగోకు చెందిన వందల కొద్దీ విమాన సర్వీసులు రద్దయ్యాయి. డీజీసీఏ నూతన ఎఫ్‌డీటీఎల్ నిబంధనలకు అనుగుణంగా సిద్ధం కావడంలో ఇండిగో వైఫల్యం చెందడంతో ఆ సంస్థ విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఆ ప్రభావం ఆ కంపెనీ షేర్లపై కూడా స్పష్టంగా కనబడుతోంది. ఇండిగో మాతృసంస్థ అయిన ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ షేర్లు స్టాక్ మార్కెట్‌లో భారీగా పతనమవుతున్నాయి. గత ఐదు సెషన్లలో ఇండిగో సంస్థ షేర్లు 9 శాతానికి పైగా పతనమయ్యాయి. సోమవారం ఉదయం ఏకంగా 7 శాతానికి పైగా పడిపోయాయి. ప్రస్తుతం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ సంస్థ షేర్లు 7.68 శాతం నష్టంలో ఉన్నాయి. దీంతో ఆ సంస్థలో పెట్టుబడి పెట్టిన వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సోమవారం నుంచి ఇండిగో కార్యకలపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. సోమవారం ఇండిగో సంస్థ 1, 650 విమాన సర్వీసులను అందిస్తోంది. కాగా, గత కొన్ని రోజుల్లో రద్దైన, తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి రిఫండ్ల రూపంలో రూ.610 కోట్లను ఇండిగో విడుదల చేసింది. అలాగే మూడు వేల బ్యాగేజీలను కూడా ప్రయాణికులకు అప్పగించిందని ప్రభుత్వం వెల్లడించింది.

## కొనసాగుతున్న బాంబు హెచ్చరికలు

శంషాబాద్ వచ్చే విమానాలకు వరుస బెదరింపులు

హైదరాబాద్,డిసెంబర్8 హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చే విమానాలకు బాంబు బెదిరింపుల పరంపర కొనసాగుతున్నది. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌కు వస్తున్న రెండు విమానాలకు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మరో మూడు విమానాలకు బెరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో ఎయిర్‌పోర్ట్ సిబ్బంది, పోలీసులు అలర్ట్ అయ్యారు. తనిఖీలు చేపట్టారు. సోమవారం ఉదయం కేరళలోని కన్నూర్ నుంచి వచ్చిన ఇండిగో ఎయిర్ లైన్స్, ఫ్రాంక్‌ఫర్ట్-హైదరాబాద్ లుఫ్తాన్సా ఎయిర్ లైన్స్, లండన్-హైదరాబాద్ బ్రిటిష్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో శంషాబాద్ విమానాశ్రయంలో వీటిని సురక్షితంగా ల్యాండింగ్ చేశారు. అనతరం బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. విమానాలకు ఐసోలేషన్‌కు తరలించారు. దీనికి సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉన్నది.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editors Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.